మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను


Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 15-07-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 266 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కరోనా బాధితులకు వైద్యం నిరాకరిస్తే

# కఠినంగా చర్యలు

- కరోనా మృతుల అంత్యక్రియలకు 15 వేలు
- క్వారంటైన్ సెంటర్ల మీద ఫోకస్ పెంచాలి
- భోజనం నాణ్యత మీద కూడా దృష్టి పెట్టాలి
- సేవల్లో నాణ్యత అనేది చాలా ముఖ్యం

**సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి: కరోనా బాధితులకు ఏ ఆస్పత్రికి కూడా వైద్యం నిరాకరించరాదని, అలా నిరాకరిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. కోవిడ్-19 బాధితులకు వైద్యం అందించని ఆస్పత్రుల అనుమతులు రద్దు చేస్తామన్నారు. ఇటువంటి ఆస్పత్రుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. కరోనా మృతుల అంత్యక్రియలకు 15 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కోవిడ్ కారణంగా మరణించిన వారికి అంత్యక్రియల విషయంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

కోవిడ్-19 నివారణ చర్యలపై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించారు. రాష్ట్రంలో కోవిడ్-19 పరీక్షలు, కేసుల వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డితో పాటు, ఆ శాఖకు చెందిన పలువురు ముఖ్య అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**క్వారంటైన్ సెంటర్లు..**

క్వారంటైన్ సెంటర్ల మీద ఫోకస్ పెంచాలని, వాటిలో పారిశుధ్యం మీద దృష్టి పెట్టాలి సీఎం వైస్ జగన్ ఆదేశించారు. భోజనం నాణ్యత మీద కూడా దృష్టి పెట్టాలన్నారు. "వచ్చే 7 రోజులు అధికారులు వాటిపై డ్రైవ్ చేయాలి. కోవిడ్ కేర్ సెంటర్లు, క్వారంటైన్ కేంద్రాలలో మంచి ప్రమాణాలు పాటించేలా చేయాల్సిన బాధ్యత అధికారులదే. అందుకు ఎలాంటి మార్పులు చేయాలన్నా చేయండి. కోవిడ్ కేర్ సెంటర్లు, క్వారంటైన్ కేంద్రాల

నుంచి ఫిర్యాదుల స్వీకరణకు ఆయా కేంద్రాల వద్ద కాల్ సెంటర్ నంబర్‌తో కూడిన హోర్డింగ్ ఏర్పాటు చేయాలి. ఫీడ్‌బ్యాక్ కోసం ప్రతి రోజూ ప్రతి సెంటర్, ఆస్పత్రికీ కాల్స్ చేయాలి. ప్రతి క్వారంటైన్ కేంద్రం, కోవిడ్ కేర్ సెంటర్,కోవిడ్ ఆస్పత్రులకు కచ్చితంగా ర్యాండమ్‌గా కనీసం 3 ఫోన్ కాల్స్ చేయాలి.క్రమం తప్పకుండా ఆ ఆసుపత్రులను, క్వారంటైన్ సెంటర్లను పర్యవేక్షించాలని" సీఎం పేర్కొన్నారు.

**సేవల్లో నాణ్యత..**

సేవల్లో నాణ్యత అనేది చాలా ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. కోవిడ్ కేర్ సెంటర్లు,

తరువాయి 2లో..

### శాసనమండలి గౌరవాన్ని మరింత ఇనుమడింపచేస్తా...

**ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్**



శాసనమండలి ఛైర్మన్ సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్

అమరావతి : శాసనమండలి సభ్యునిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం విలువలు పాటిస్తూ, పెద్దల సభ గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తానని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. శాసన మండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మంగళవారం ఆయన మీడియాతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆవరణలో మాట్లాడారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పేదలకు సంక్షేమం అందించాలనే ముఖ్యమంత్రి ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వర్తించానని, తన పదవీ కాలంలో చట్ట సభలకు విధిగా హాజరయ్యానన్నారు. ఈ పర్యాయం కూడా మరింత బాధ్యతతో పెద్దల సభలో హుందాతనంగా వ్యవహరిస్తానని డొక్కా మాణిక్య వరప్రసాద్ వెల్లడించారు.

అంతకుముందు ఎమ్మెల్సీగా డొక్కా మాణిక్య వరప్రసాద్ తో శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ తన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయనకు శాసనమండలి

తరువాయి 2లో..

### ఆగస్టు 1 నుంచి పర్యాటక ప్రాంతాల్లోకి

# సందర్శకులకు అనుమతి

రాష్ట్రంలో 7 చోట్ల 5 స్టార్, 7 స్టార్ హోటళ్ల ఏర్పాటు

పీపీపీ పద్ధతిలో నిర్మాణం

అల్లూరి సీతారామరాజు పేరిట కొత్త జిల్లా

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు(అవంతి శ్రీనివాస్)



అమరావతి : కేంద్ర ప్రభుత్వ కొవిడ్-19 నిబంధనలను పాటిస్తూ ఆగస్టు ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను తెరిచి వాటిలోకి సందర్శకులను, పర్యాటకులకు అనుమతిస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు (అవంతి శ్రీనివాస్) తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో రాష్ట్రంలో 5, 7 స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా అల్లూరి సీతారామరాజు పేరుతో జిల్లా ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో టూరిజం, శిల్పారామం, సాంస్కృతిక విభాగాలపై ఆయా శాఖాధిరులతో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడారు. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా కేంద్ర ప్రభుత్వ నిబంధనలననుసరించి గత మార్చి నెల నుంచి రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మూసివేశామన్నారు. నెలకు రూ.10 కోట్ల చొప్పున్న నేటి వరకూ రూ.60 కోట్ల మేర

# పరవాడ ఘటనపై స్పందించిన పవన్



విశాఖపట్నం: విశాఖ సాల్వెంట్ కర్మాగారంలో జరిగిన పేలుడు ప్రమాదం దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ జిల్లాలోని గాజువాక, పరవాడ కేంద్రాలుగా విస్తరించిన పారిశ్రామిక ప్రాంతాల్లో వరుసగా ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సాయినార్ ఫార్మా ఘటన మరువక ముందే రాంకీ ఫార్మాసిటీలోని విశాఖ సాల్వెంట్ కర్మాగారంలో నిన్న

తరువాయి 2లో..


# యాక్టివ్ కేసుల కంటే రికవరీ రేటు ఎక్కువ




న్యూఢిల్లీ: దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 9 లక్షలు దాటినప్పటికీ రికవరీ రేటు కూడా పెరగడం ఊరటనిచ్చే అంశమని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. మే 2 నుంచి 30 మధ్య రికవరీ కేసుల కంటే కోవిడ్ కేసుల సంఖ్య అధికంగా ఉండేదని, ప్రస్తుతం యాక్టివ్ కేసుల కంటే రికవరీ రేటు 1.8 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. దేశంలోని 20 రాష్ట్రాలలో రికవరీ రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉందని.. మొత్తంగా దేశంలో కరోనా రికవరీ రేటు

తరువాయి 2లో..

## అమృతమూర్తికి అశ్రునివాళి



మహోన్నతమైన వ్యక్తిత్వంతో
మా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచావు..
మీ చిరునవ్వులు...
మీ మృధు మధురమైన మాటలు..
మీ స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు...
మీరు మాకు పంచిన ఆత్మీయ అనురాగాలు
ఎన్నడూ మరువలేము. మీ మరణం
మాకు తీరనిలోటు. మా నుండి దూరమైనందుకు
మిక్కిలి చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు స్వర్గ ప్రాప్తి
కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

నీ ప్రియమైన భర్త:
డా|| కూటికుప్పల సూర్యారావు
పద్మశ్రీ పురస్కార గ్రహీత
MBBS (AMC), MD(FAM. Med PGIM Colombo)
M.A Ph.D (And Uni) MNAMS (Med)
DFM FHM (CMC Vellore) FCGP FRCP (London)
FAMS (India) DSc (Hons)

కీ||శే|| శ్రీమతి కూటికుప్పల గృహలక్ష్మి గారు
మురళీనగర్ వనితా వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక ప్రప్రథమ అధ్యక్షురాలు
(13-01-1967 - 03-07-2020)


కుమారుడు - కోడలు
కూటికుప్పల శ్రీచరణ్ - డా|| అశ్విని
IRS
మనుమడు: వ్యాసశ్రీ నరేంద్ర విహాన్
కుమార్తె - అల్లుడు
సృజన - నందు
B.Tech, MBA B.Tech, MS (UK)
మనుమరాళ్లు: నక్షత్ర, నేత్ర
చిన్న కుమార్తె: డా|| శ్రవణ
తల్లి: శ్రీమతి పైడి అమ్మాయమ్మ
వియ్యంకుడు - వియ్యపురాలు:
సనపల రామారావు, M.Tech, - శ్రీమతి విద్యులత

పెద్దమరిది - తోటి కోడలు, వారి పిల్లలు
కూటికుప్పల అప్పారావు - శ్రీమతి లలిత
మోదలవలస మాధురి - రామారావు, డా|| కె.మధుకర్, MDS
చిన్న మరిది - తోటి కోడలు, వారి పిల్లలు
కూటికుప్పల నాగేశ్వరరావు, MBA - శ్రీమతి మాధవి
సాహితి, హర్ష
ఆడపడుచులు - సోదరులు, వారి పిల్లలు
శ్రీమతి పైడి ధమయంతి - సింహాచలం, MA, LLB
బగాది సౌజన్య - లోకేష్, (USA), దుంపల లావణ్య-వెంకటేష్
శ్రీమతి పైడి కమల - మురళి
పైడి సుధీర్, MA, LLB, సనపల జ్యోత్స్న - డా|| శశికిరణ్

శ్రీమతి పూజారి సుగుణ - జానకీరాం
లక్ష్మీకాంత్, IIT, సాగర్
అన్నయ్య - వదిన:
పైడి రామకృష్ణ - శ్రీమతి అమ్మాజీ
మేనల్లుడు - అతని భార్య:
డా|| పైడి కార్తిక్ - డా|| శాలినీ
M.S.(Ortho) M.S.
మేనకోడలు - ఆమెభర్త:
దుంపల జయశ్రీ - లక్ష్మణరావు
మేనకోడలు - ఆమె భర్త:
దుంపల శిరీష - డా|| సాగర్, M.D
తమ్ముడు - మరదలు:
పైడి భాస్కర్ - శ్రీమతి పద్మ
మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ: నేడు అనగా తేది. 15-07-2020 బుధవారం, ఉదయం 11.00 గం||లకు పూజా కార్యక్రమం విశాఖపట్నం, మురళీనగర్, వర్మ కాంప్లెక్స్ దగ్గర, డోర్ నెం. 39-6-27/3,లో గల మా స్వగృహమునందు జరుపబడును. మొబైల్: 81793 34406, 81253 70123

# స్వచ్ఛంధ సంస్థలకు నాబార్డు సహాయం



శ్రీకాకుళం : స్వచ్ఛంధ సంస్థలకు అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తూ ఆర్థిక సహాయాన్ని నాబార్డు అందిస్తుందని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి మిలింద్ చౌసాల్కర్ అన్నారు. బెజ్జిపురం యూత్ క్లబ్ లో మంగళ వారం స్వచ్ఛంద సంస్థలతో మిలింద్ చౌసాల్కర్ సమీక్షించారు. నాబార్డు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంట రుణాలు అందించుటకు, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకు పెట్టుబడి పరపతి అందించుటతో సహా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించుటకు బ్యాంకులకు సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్.ఐ.డి.ఎఫ్ ద్వారా మౌళికసదుపాయాల కల్పనకు ఆర్థిక సహాయం చేస్తుందని ఆయన చెప్పారు. సాగు నీరు, విద్య, వైద్యం, తాగు నీరు, గ్రామీణ అనుసంధాన రహదారులు, వంతెనలు తదితర సామాజిక మౌళికవసతుల కల్పనకు జిల్లాకు రూ.5 వందల కోట్లను గత ఐదు సంవత్సరాలలో ఆర్థిక సహాయంగా అందిండం జరిగిందని తెలిపారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛంధ సంస్థలకు నాబార్డు సహాయం అందిస్తుందని అన్నారు. స్వచ్ఛంధ సంస్థలు లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ ఉత్పాదక సంస్థలు (ఎఫ్.పి.ఓలు) దేశంలో మార్కెటింగు అవకాశాలను సద్వినియోగించుకోవాలని చౌసాల్కర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో బెజ్జిపురం యూత్ క్లబ్ అధ్యక్షులు ఎం.ప్రసాద రావు, బ్రెడ్స్ ప్రాజెక్టు డైరక్టర్ వి.సాంబమూర్తి, సి.ఎ.వి.ఎస్ కార్యదర్శి పడాల భూదేవి, హెచ్.డి.ఎస్.ఎ డైరక్టర్ పి.వి.రమణ, విద్యా ఫౌండేషన్ అధ్యక్షులు ఉద్దండ రావు ప్రసాద్, ఆర్ట్స్ కార్యదర్శి ఎన్.సన్యాసి రావు తదితరులు పాల్గొని సూచనలు, సలహాలు అందించారు.

# వచ్చే ఐదేళ్లలో సునామీ

**ఏపీ ఆర్థిక వ్యవస్థపై యండమూరి వీరేంద్రనాథ్ అద్భుత విశ్లేషణ, హెచ్చరికలు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ప్రముఖ రచయిత, సాహిత్య అకాడమీ గ్రహీత యండమూరి వీరేంద్రనాథ్ కీలక విశ్లేషణ చేశారు. ప్రభుత్వాలు పేదలకు ఉచితం, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలపై మోయలేని భారాలను వేస్తున్నాయని, ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**రాబోయే ప్రమాదం తెలుసుకోకుండా..**

'మన రాష్ట్ర వ్యవస్థ ఇలా తయారవటానికి అంకురార్పణ 20 ఏళ్ల క్రితం ప్రారంభం అయింది. రాబోయే ప్రమాదాన్ని తెలుసుకోకుండా కాంగ్రెస్ గానీ, టీడీపీ గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ పోటీ పడి ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇది ఇతర రాష్ట్రాలకు పాకింది' అని యండమూరి వ్యాఖ్యానించారు.

**ప్రజలు పూర్తిగా పని మానేసి...**

'సంపన్నుల నుంచి పన్నులు వసూలు చేసి, బీదలను పైకి తీసుకురావటం సోషలిజం. కానీ సంపన్నులు 'డబ్బు పెంచుకోవటానికి 'ఉత్పత్తి' అవసరం లేదన్న' విషయం తెలుసుకున్నారు. ఉత్పాదన తగ్గించి, 'సంపద సృష్టించటం' మానేశారు. నేను ఇప్పటికే ఈ రియల్ ఎస్టేట్, మనీ లాండరింగ్ కాన్సెప్ట్‌లపై వరించాను. దీంతో పన్నుల రాబడి తగ్గిపోతోంది. మరోవైపు, బీదలు పైకి రావటానికి బదులు ఉచిత చదువు, వైద్యం, బియ్యం, కరెంటు. అంతా ఉ..చి..తంగా పొందటానికి అలవాటు పడుతున్నారు. ఇంకో దశాబ్దం అయ్యేసరికి 95 శాతం ప్రజలు పని పూర్తిగా మానేసి, ప్రభుత్వంపై ఆధారపడతారు. వారినీ తప్పు పట్టలేం. ఉత్పాదన లేనప్పుడు, ఇసుక దొరకనప్పుడు, కొత్త పరిశ్రమలు రానప్పుడు పన్నులు ఎక్కడ ఉంటాయి?' అని యండమూరి ప్రశ్నించారు.

**ఇలా మనుగడ కష్టసాధ్యమే..**

'సరే. సోషలిజం సంగతి పక్కన పెడదాం. మీకు తెలుసా? మన రాష్ట్రం ఎఫ్ఆర్‌బీఎం(ద్రవ్య బాధ్యత, బడ్జెట్ మేనేజ్‌మెంట్) క్రమశిక్షణ పరిమితి 3.5ను దాటింది.

కానీ, ఇది మనుగడకు ఎంతమాత్రం సరిపోదు అని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణలో అధమ స్థానం ఇది. మన ఆదాయం 55 వేల కోట్లు అయితే ఉచిత వరాలు 50 వేల కోట్లు. వడ్డీ కట్టటానికి అప్పు చేస్తున్న స్థితి. మరో వైపు ప్రభుత్వం కాంట్రాక్టర్లకీ, ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకీ, ఇంజనీరింగ్ కాలేజీలు మొదలైనవాటికీ ఏడాది కాలంగా దాదాపు 25 వేల కోట్లు బాకీపడి ఇవ్వటం లేదు. ఇదిలా ఉండగా పెన్షన్లు 1,000 శాతం% పెరిగాయి' అని యండమూరి వివరించారు.

**ఆర్థిక సునామీ తప్పదు..**

'రూ. 50వేల కోట్లు అప్పులు, రూ. 50వేల కోట్ల వేజ్ బిల్లు, వడ్డీ రూ. 25వేల కోట్ల చెల్లింపుల హామీతో ప్రభుత్వం రూ. 2.2కోట్ల బడ్జెట్ అంచనా వేసింది. ఇక కొత్త పరిశ్రమలకి పెట్టుబడి ఎక్కడుంది? దాంతో వచ్చే పదేళ్ళలో నిరుద్యోగం మరింత పెరిగిపోతుంది. అప్పటికే దివాళా తీసి ఉన్న రాష్ట్రానికి కేంద్రం సాయం చెయ్యదు. అధికారం నిలుపుకోవటానికి పార్టీలు వేసే మెతుకలకి బలి అయ్యేది మనమే. ప్రస్తుతం ప్రమాదం చాప క్రింద నీరులా నెమ్మదిగా వస్తోంది. మరో అయిదేళ్ళకి ఇది సునామీ అవుతుంది. మళ్ళీ చెపుతున్నాను. ఇది రాజకీయ ఉపన్యాసం కాదు. కేవలం ఆర్థిక రంగానికి సంబంధించింది' అని యండమూరి వీరేంద్రనాథ్ సున్నితంగా హెచ్చరించారు.

## భవిష్యత్ తరాల కోసం పెద్దలు ముద్రగడ పునరాలోచించుకోవాలి

**కాపుసేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు బి.ఎన్.మూర్తి**



విశాఖపట్నం : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కాపు సేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు బండారు నారాయణమూర్తి (బి. ఎన్.మూర్తి) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మహోధ్యమంగా సాగుతున్న కాపు పోరాటం నుంచి పెద్దలు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైదొలుగుతున్నట్లు నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిపై బి.ఎన్.మూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల కోసం పెద్దలు ముద్రగడ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని కాపుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. కాపుజాతిని ఏకం చేసి.. ఉద్యమాన్ని దశదిశలా వ్యాపించిన పెద్దాయన నిర్ణయంతో తాను తీవ్రంగా విబేధిస్తున్నానన్నారు. కాపు జాతి ఉద్యమాన్ని నడపడంలో ఆయన ఎన్ని కష్టాలను ఎదుర్కొన్నారో... ఎన్ని నష్టాలను చవిచూశారో తనకు పూర్తిగా తెలుసునన్నారు. పదవులను త్యాగం చేసి, తన రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి, ఆస్తిని సైతం తృణప్రాయంగా ఖర్చు చేసిన ముద్రగడ ఉద్యమాన్ని వదులుతారని తాను ఊహించలేదని చెప్పారు. ఆయన పై బురదజల్లి.. ఆయన్ని మానసిక వేదనకు గురి చేస్తే అది కాపుజాతి యావతకు తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. ఎన్నో కష్టాలను, నష్టాలను దాటుకొని జాతిని ఏకం చేసిన పెద్దాయన తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. కాపునాడు ఉద్యమం ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన వంగవీటి మోహన రంగా తర్వాత ముద్రగడ పద్మనాభం లాంటి నిబద్ధత ఉన్న ఉద్యమ నేత నిష్క్రమించడం సరికాదని అన్నారు. తన కుటుంబం సైతం ఎన్నో అవమానాలను పడినా కూడా భరించి,

జాతి కోసం పని చేస్తున్నటువంటి ఉద్యమకారుడు ముద్రగడ ఒక్కరేనన్నారు. నేడు లక్షల కాపు విద్యార్థులు చదవుకోవడానికి ముద్రగడ మాత్రమే కారణమని , ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకూ తాము ఉద్యమిస్తామన్నారు. భవిష్యత్తు తరాల కోసం కాపుజాతి ఆకలి తీర్చడానికి, రిజర్వేషన్ సాధనకు ఆయన ముందుండాలని విజ్ఞప్తి చేశారు.

లాక్‌డౌన్ కి సహకరించాలి

## కరోనా సామాజిక వ్యాప్తిని నిరోధించాలి

- మంత్రి ధర్మాన కృష్ణదాస్




నరసన్నపేట : కరోనా సామాజిక వ్యాప్తి దశలో ఉన్నందున జిల్లాలో పలు చోట్ల లాక్ డౌన్ పెట్టాల్సి వచ్చిందని, అందరూ ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించాలని మంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. కేబినెట్ సమావేశం కోసం మంగళవారం ఉదయం విజయవాడ బయలుదేరిన ఆయన అంతకుమునుపు జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. భౌతిక దూరం, మాస్క్ ధరించడాన్ని అందరూ విధిగా పాటించాలని కోరారు. కరోనా తొలినాళ్లలో జిల్లా ప్రజలు చూపించిన స్ఫూర్తి, క్రమేపీ కనిపించడం లేదని ఫలితంగా జిల్లాలో కేసులు పెరుగుతున్నాయనే అభిప్రాయం ఉందన్నారు. అధికార యంత్రాంగం సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కేసులు పెరుగుతుండటానికి అది కూడా ఒక కారణమని భావిస్తున్నామన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని, సప్త వార ప్రక్రియ పేరుతో ఇంటింటికి స్టిక్కర్లు అతికించి, వారి వారి వయసు రీత్యా ఆరోగ్య పరిస్థితులను నోట్ చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 1895 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇచ్ఛాపురం, పలాస, నరసన్నపేట, శ్రీకాకుళం, రాజాం, పాలకొండ పట్టణాల్లో లాక్ డౌన్ కారణంగా ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 130 కంటైన్మెంట్ జోన్లలో నిత్యావసరాలకు, ఇతర అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడిచిన 12 రోజులుగా కేసుల ఉధృతి పెరుగుతున్నట్టు ప్రభుత్వం గుర్తించిందన్నారు.

లాక్ డౌన్ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ సహకరించాలని, కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు అంతకు మించి వేరే దారి లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలను అనుసరించండని మంత్రి ప్రజలను కోరారు. దయచేసి అందరూ ఇంటికే పరిమితం కావాలని, ఒకవేళ ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా, ప్రాణా పాయ పరిస్థితులు ఎదురైనా ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి సేవలు, సూచనలు పొందాలని కోరారు. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అందరూ సహకరించాలని కోరుతున్నామని మంత్రి కృష్ణ దాస్ పేర్కొన్నారు

## సుప్రీం తీర్పును ఏపీ ప్రభుత్వం గ్రహించాలి : చంద్రబాబు




అమరావతి: కేరళలోని అనంత పద్మనాభస్వామి ఆలయ నిర్వహణపై సోమవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఓ మైలురాయి అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ట్రస్టుల నిర్వహణలో సంప్రదాయాల పవిత్రతను ధర్మాసనం రక్షించిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం గ్రహించాలన్నారు. సింహాచలం బోర్డు, మాన్సాస్ ట్రస్టులో జోక్యం మానేయాలని డిమాండ్ చేశారు. కుటుంబం నడిపే ట్రస్టులో జోక్యం సరికాదని హితవు పలికారు.

కంపెనీలకే వత్తాసు పలుకుతారా?

పదిహేను రోజుల్లో 2 దుర్ఘటనలు, రెండు నెలల్లో 3 కంపెనీల్లో ప్రమాదాలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని చంద్రబాబు విమర్శించారు. పార్టీ సీనియర్ నాయకులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్జీపాలిమర్స్ ఉదంతం, రాంకీ ఫార్మాసిటీలోని విశాఖ సాల్వెంట్స్‌లో వరుసగా దుర్ఘటనలు జరిగాయన్నారు.బాధితులను ఆదుకునే చర్యలు తీసుకోకుండా కంపెనీలకే అధికార వైకాపా వత్తాసు పలుకుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించడం హేయమని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా మచ్చా శివ జన్మదిన వేడుకలు



పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డులో గల దేశపాత్రునిపాలెంలో స్థానిక నాయకులు మచ్చాశివ కుమార్ జన్మదిన వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి. ముందుగాస్థానీకులు, స్నేహితులు మద్య కేక్ చేసి స్నేహితులుకు పంచిపెట్టారు. అనంతరము అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో వెన్నల శివ తథితర్లు పాల్గోన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కరోనా బాధితులకు వైద్యం నిరాకరిస్తే కఠినంగా చర్యలు

కోవిడ్ ఆస్పత్రులు,క్వారంటైన్ సెంటర్లలో నాణ్యతపై దృష్టిపెట్టని అధికారులకు నోటీసులు జారీచేయాలని సీఎం వైఎస్ జగన్ఆదేశించారు. మనం దీర్ఘకాలం కోవిడ్‌తో పోరాడాల్సిన అవసరం ఉంది. చేసే పనుల్లో నాణ్యత లేకపోతే ఫలితాలు సాధించలేమని సీఎం స్పష్టం చేశారు.

**కోవిడ్ ఆస్పత్రులు..**

కోవిడ్ ఆస్పత్రుల్లో కూడా వైద్య సేవలపై పూర్తి దృష్టి పెట్టండి. జీఎంపీ ప్రమాణాలున్న మందులు వాటిలో చికిత్స పొందుతున్న వారికి అందాలి. రానున్న కాలంలో అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అవగాహన కల్పించాలి**

కోవిడ్ పరీక్షలు చేయించుకోవడానికి శాశ్వత కేంద్రాలు ఉండాలని అవి ఎక్కడ ఉన్నాయనే దానిపై ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సీఎం వైఎస్ జగన్ సూచించారు."ఎవరికైనా కోవిడ్ సోకిందన్న అనుమానం ఉంటే వారు ఎక్కడకు వెళ్లాలి ఎవరికి కాల్ చేయాలి? వారు ఏం చేయాలన్న దానిపై చైతన్యం ఉండాలి. ఆ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించే హోర్డింగ్స్‌ను విస్తృతంగా పెట్టాలి. అదే విధంగా టెస్టులు ఎస్ఓపీ ప్రకారం చేయాలి. ఎవరికి చేయాలి అన్న దానిపై స్పష్టమైన ప్రోటోకాల్ ఉండాలి. టెస్టులు చేయాల్సిన వారి కేటగిరీలను స్పష్టంగా పేర్కొనాలని" సీఎం సూచించారు.

కంటైన్‌మెంట్ ప్రాంతాల్లో కాంటాక్ట్ ట్రేసింగ్ చేయడానికి ప్రత్యేక బస్సులను వినియోగించి పరీక్షలు చేస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అలాగే హైరిస్క్ ఉన్న క్లస్టర్లలో కూడా ఆ బస్సుల ద్వారా పరీక్షలు చేసి కాంటాక్ట్ ట్రేసింగ్ చేస్తున్నామని తెలిపారు. టెస్టుల్లో నెగెటివ్ వచ్చినా సరే.. ఎక్స్‌రేలో విభిన్నంగా కనిపిస్తే పాజిటివ్‌గా పరిగణిస్తూ వైద్యం అందిస్తున్నామని సీఎం వైఎస్ జగన్‌కు అధికారులు తెలిపారు. పాజిటివ్‌గా తేలిన వారు ఆలస్యంగా ఆస్పత్రికి వస్తుండటంతో మరణాలు సంభవిస్తున్నాయని, అందుకే వాటిని తగ్గించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు.

వైద్యులు, నర్సులు..

కోవిడ్ వైరస్ వ్యాప్తి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆమేరకు సన్నద్ధం కావాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి అనుసరిస్తున్న ప్రణాళికను సీఎం అడిగి తెలుసుకున్నారు. విపత్తు సమయంలో వారు సేవలందిస్తున్నందున వారికి మెరుగైన జీతాలు ఇవ్వాలని సీఎం తెలిపారు. అవసరాలకు అనుగుణంగా వైద్యుల నియామకానికి సన్నాహాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఇప్పటికే వైద్యులు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది డేటా బేస్ సిద్ధం చేశామని వెల్లడించారు. కనీసం 17 వేలకు పైగా డాక్టర్లు, 12 వేలకు పెగా నర్సుల సేవలు పొందేందుకు ప్రణాళిక రూపొందించి.. కోవిడ్ విస్తృతి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారి సేవలు వినియోగించుకుంటామని ముఖ్యమంత్రికి అధికారులు తెలపగా, ఆ ప్రణాళికకు సీఎం వైఎస్ జగన్ అంగీకారం తెలిపారు.

## ఆగస్టు 1 నుంచి పర్యాటక ప్రాంతాల్లోకి సందర్శకులకు అనుమతి



నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు. లాక్ డౌన్ నిబంధలకనుగుణంగా వచ్చే నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను తెరవనున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే తెలంగాణాలో పర్యాటక ప్రాంతాల్లోకి సందర్శకులకు అనుమతులు ఇచ్చారన్నారు. నాలుగు నెలల నుంచి పర్యాటక ప్రాంతాలు మూతపడి ఉన్నాయని, మరో 15 రోజుల్లో ఆయా ప్రాంతాల్లో మరమ్మత్తులు ఉంటే వాటిని పూర్తి చేసి, ఆగస్టు ఒకటో తేదీ నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

**7 చోట్ల 5 స్టార్, 7 స్టార్ హోటళ్ల ఏర్పాటు...**

రాష్ట్రంలో ఏడు పర్యాటక ప్రాంతాల్లో 5 స్టార్, 7 స్టార్ హోటళ్ల ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో ఈ హోటళ్ల ఏర్పాటుకు ప్రణాళిలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఇందుకోసం మరో వారం రోజుల్లో 13 జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కొవిడ్ నిబంధనలను అనుసరించి రాష్ట్రంలో ప్రముఖుల జయంతులు, వర్ధంతులను నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

**అల్లూరి సీతారామరాజు పేరిట జిల్లా ఏర్పాటు....**

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని అవంతి శ్రీనివాస్ వెల్లడించారు. విశాఖ జిల్లాలో ఏర్పడే కొత్త జిల్లాకు స్వాతంత్ర్య సమర యోధుడు, మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. 3 రాజధానులతో వేర్పాటు వాదానికి అడ్డుకట్ట.... రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లోనే అభివృద్ధి కేంద్రీకృతమవ్వడంలో మిగిలిన ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. రాష్ట్రంలో మరోసారి వేర్పాటు వాద ఉద్యమానికి తావులేకుండా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేది సీఎం జగన్ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా న్యాయ, శాసన, కార్యనిర్వాహక రాజధానులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. ఏ ప్రాంతానికో, ఏ వర్గానికో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకం కాదన్నారు. ఏడాది కాలంలోనే మూడున్నర కోట్ల మంది ప్రజలకు లబ్ధి కలిగేలా సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. కృష్ణా, గుంటూరు సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు శభాష్ అనేలా సీఎం జగన్ పాలన అందిస్తున్నారన్నారు.

**పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే...**

కార్మికులతో పాటు చుట్టు పక్కల ఉండే ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిచ్చేలా రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ భద్రతా ప్రమాణాలు పాటించాలని మంత్రి అవంతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమని, అదే సమయంలో ప్రజల ప్రాణాలకు అధిక ప్రాధాన్యతిస్తామని ఆయన తెలిపారు. విశాఖపట్నంలోని పరవాడలోని ఫార్మా కంపెనీలో చోటు చేసుకున్న ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారని, గాయపడిన ముగ్గురికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించామని తెలిపారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించనున్నామన్నారు.

అంతకుముందు నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్, శిల్పా రామం సీఈవో బీజే జయరామ్, పర్యాటక శాఖ సీఈవో ప్రవీణ్ కుమార్, ఆర్.డి. మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ ఘటనపై స్పందించిన పవన్

అర్ధరాత్రి జరిగిన ప్రమాదం స్థానికులను భయబ్రాంతులకు గురిచేసిందన్నారు. "వరుస ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి భద్రతా ప్రమాణాలు ఎందుకు పాటించడంలేదు? ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంటోంది? ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరిలోనూ తలెత్తుతున్నాయి. రసాయనాలు నిల్వచేస్తున్న ప్రమాదకర పరిశ్రమలో రక్షణ ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలి కదా? విశాఖ సాల్వెంట్ పరిశ్రమలో రక్షణ ఏర్పాట్లు సరిగా ఉంటే ప్రమాదం ఎందుకు జరిగిందో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వడంతో పాటు, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి. ఈ ప్రమాదంపై ప్రభుత్వం క్షుణ్ణంగా విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు.

## యాక్టివ్ కేసుల కంటే రికవరీ రేటు ఎక్కువ

63 శాతంగా ఉందని తెలిపింది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే గుజరాత్‌లో రికవరీ రేటు అత్యధికంగా(70 శాతం) ఉందని పేర్కొంది. ఇక కరోనా కేసుల వృద్ధిరేటు గణనీయంగా తగ్గుతోందని, ప్రస్తుతం ఇది 3.4 శాతంగా ఉందని వెల్లడించింది. ప్రతీ 10 లక్షల జనాభాకు 657 కేసులు నమోదవుతున్నాయని.. 8 రాష్ట్రాల నుంచి 36 శాతం కేసులు నమోదయ్యాయని తెలిపింది. మొత్తం పది రాష్ట్రాల నుంచి 86 శాతం కేసులు నమోదవుతున్నట్లు పేర్కొంది. దేశంలో మొత్తం కరోనా కేసులలో 50 శాతం మహారాష్ట్ర, తమిళనాడుకు చెందినవేనని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ ఓఎస్‌డీ రాజేశ్ భూషణ్ మంగళవారం వివరాలు వెల్లడించారు.

## శాసనమండలి గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తా...

సభ్యుల ప్రవర్తనా నియమావళి కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె.కనకారావు తదితరలు పాల్గొన్నారు.



### నీటి వనరుల నిర్వహణ-పర్యావరణ మార్పుల ప్రభావంపై

# అంతర్జాతీయ వెబినార్

- పోస్టర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహిస్తోంది. ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే వెబినార్ పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఈ రోజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్తమాన సమాజ అవసరాలను గుర్తించి తదనుగుణంగా సదస్సుల నిర్వహణ మంచి పరిణామమన్నారు. సమాజ అవసరాలకు అనుగుణంగా సదస్సులను నిర్వహించాలన్నారు. సదస్సు నిర్వాహకులను అభినందించారు. ప్రస్తుత సమయంలో సాంకేతికతను లాభదాయకంగా మార్చుచుసుకుంటూ సదస్సుల నిర్వహన జరపాలన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.జి మునిరెడ్డి మాట్లాడుతూ వాతావరణ మాప్పులు పర్యావరణంపై ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. వీటి ప్రభావంలో ప్రాంతాల వారీగా వ్యత్యాసం ఉందన్నారు. వలసలు పెరగడం, జనాభా వృద్ధి నీటి వనరుల లభ్యతను ప్రభావితం చేస్తున్నాయన్నారు. వీటికి పర్యావరణ మార్పులు తోడవుతున్నాయన్నారు.ప్రపంచ వ్యాప్తంగా నిపుణులు వీటిపై చర్చించి, తగిన పరిష్కారాలను, సూచనలు చేయడం జరుగుతుందన్నారు.

సదస్సులో ప్రధానంగా నదీపరావాహ ప్రాంతాలు, రుతుపవనాలు, పట్టణ వరదలు, భూగర్భ జలాలు, మంచు-గ్లేషియర్‌లు, హైడ్రో పవర్ వినియోగం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.భారత్‌తో పాటు జపాన్, ఆస్ట్రేలియా, మలేషియా, థాయిలాండ్, కువైట్, అమెరిగా తదితర దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సదస్సులో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, విభాగాధిపతి టి.వి ప్రవీణ్ తదితరులు పాల్గొంటారన్నారు.

## మంత్రి అవంతి ఆదేశాలతో బోర్లు ఏర్పాటు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు లో గత శుక్రవారం వార్డులో మంత్రి అవంతి శ్రీనివాస్ సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులకు పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు కార్యక్రమం అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అయితే కొంత మంది స్థానికులు నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన మంత్రి బక్కన్న పాలెం,బి2 కాలనీ అలాగే లక్ష్మి వాని పాలెం స్కూల్ లో మంగళవారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బోర్లు వేశారు. దీనితో స్థానికులు మంత్రి అవంతి కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు గాదె రోసి రెడ్డి,ఈ.ఎన్.ఎస్ చంద్ర రావు,పోతిన ఎల్లాజీ,దడాల భాస్కరరావు స్కూల్ హెచ్‌ఎం మరియు బి2 కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేయవద్దు

### కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర

కొయ్యూరు : సోషల్ మీడియాలో కరోనా పై అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర హెచ్చరించారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కరోనా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో కరోనా గురించి అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విశాఖ సాల్వెంట్స్ ప్రమాదంలో ఒకరు మృతి

### శోకసంద్రంలో శ్రీనివాస్ బంధువులు







పరవాడ : పరవాడ పార్మసిటీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకరుమృతి చెందారు, మృతుడ్ని విశాఖజిల్లా అనకాపల్లి గవరపాలెనికి చెందిన కాండ్రేగుల శ్రీనివాస్ గా (40) గుర్తించారు. సంతోషిమాత గుడివద్ద స్వస్థలం అయినప్పటికీ ఉద్యోగరీత్యా పార్మసిటీ సమీపంలో నివాసం ఉంటున్నారు, అయనకు బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు ప్రమాదం జరిగినవెంటనే బంధువులుహుటాహుటానా కంపెనీ దగ్గరకు చేరుకున్నారు. అయితే శ్రీనువాస్ ప్రమాదం నుండి తప్పించికుని గోడదూకి వెళ్ళిపోయారని ప్రమాదం నుండి బయటపడినవారు చెప్పడంతో బందువులు చుట్టప్రక్కల వెతకడం మొదలుపెట్టారు. అయిన పలితంలేకపోయింది. మంగళ వారము ఉదయం కంపెనీలో శిధిలాలమద్య శ్రీనివాస్ మృతదేహన్ని గుర్తించారు. శ్రీనివాసు మృతికి కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఉద్యోగులు అరోపిస్తున్నారు. మృతునికి తగిన న్యాయం చేయాలనీ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ గృహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



గాజువాక: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ నివాసాన్ని గుర్తు తెలియని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడం దారుణమని, పాల్పడిన వారిపై కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గాజువాక కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశారు. మంగళవారం గాజువాకలో గాజువాక కాంగ్రేస్పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మేటి రమణారావు ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు గొల్లకోటి సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇలాంటి దుష్ట చర్యలు తగదని ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణమే దుండగులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. దొమ్మేటి రమణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటివి చాలా చర్యలు ఎక్కువవుతున్నాయని,కేంద్ర ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. పి.సి.సి కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్. సాకే శైలజానాథ్ పిలుపు మేరకు ఈ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేట్ అభ్యర్థులు, నాయకులు ఆడారి సూరిబాబు, గవర వెంకటరమణ రావు, మొహిద్దిన్,స్వర్ణ,అస్మత్ అలి, దొమ్మేటి వరలక్ష్మి,రంజిత రెడ్డి,వరలక్ష్మి,నాగేష్ ,రాజు,అప్పారావు,ప్రసాద్,వెంకటరమణ, పీత గురుమూర్తి, నాగరాజు, శివ, నీలకంఠం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వినాయక నిమజ్జనోత్సవ కమిటీ ప్రకటన



అనకాపల్లి : వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డ్ లో ఉన్న లక్ష్మీ గణపతి దేవాలయం లో జరుగుతుందని కమిటీ ప్రతినిధులు కాండ్రేగు శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందిన నేతలు రావాలని కోరారు. ఈ సమావేశమునకు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి ముఖ్య నేతలు మందపాటి జానకి రామ రాజు. మల్ల సురేంద్ర. తదితర ముఖ్య నేతలు హాజరు అవుతారని తెలిపారు. ఆగస్టు 22వ తేదీన జరుగు వినాయక చవితి నవరాత్రులు పూర్తయిన తర్వాత జరుగు నిమజ్జనోత్సవ కార్యక్రమంపై నూతన కమిటీ ఏర్పాటు పై చర్చలు జరుగుతాయన్నారు మాస్కులు దరించి ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి కిషోర్, కొడుకుల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



భీమునిపట్నం: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు ఆదేశాలు మేరకు, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ నివాసమును కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయటాన్ని నిరసిస్తూ, భీమునిపట్నం నియోజకవర్గం లో గాదం మహేష్ ఆధ్వర్యంలో కదిరి జగన్, పల్లా వెంకటరావు, పడాల రమణ నేతృత్వంలో విగ్రహం నకు పూల మాలలు వేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భీమునిపట్నం తహసీల్దార్ కార్యాలయం కి వెళ్లి తహసీల్దార్ ఈశ్వరరావు కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటా సన్యాసిరావు, నాగమణి, సత్యనారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమునిపట్నం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తెడ్డు రామదాసు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం రామ దాసు మాట్లాడుతూ మహారాష్ట్రలోని ముంబై నందు అంబేద్కర్ రాజగృహ గ్రంథాలయం పై రాళ్లు రువ్వి దాడికి పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలని చాలా కాలంగా దళితులపైన అంబెద్కర్ విగ్రహాలపైన దాడులు జరపడం పిరికి పందల చర్య గా చెప్ప వచ్చని అన్నారు. ఈ దేశానికి దిశ నిర్దేశం చేసినది. రాజ్యాంగ నిర్మా ణములో ప్రధాన పాత్ర పోషించి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సార్వభౌమాధికారాన్ని తెలియజేసే అపార మేధావి బాబా సాహెబ్ అంబెద్కర్ ను దూషించటం, దాడి చేయటం వంటి చర్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమములో వియ్యపు ఎర్రాజి చొక్క నర్సింగ రావు, నిమ్మకాయల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జనసైనికులు



పరవాడ : పరవాడ వద్దగల పార్మాసిటీలోని రాంఖీ చెందిన విశాఖ సాల్వెంట్ పరిశ్రమలోని జరిగిన ప్రమాదం గురించి తెలుసుకుని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకరరావు మరియు రాష్ట్ర పర్యావరణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య ప్రమాద స్థలంలో పర్యటించారు. తరచూ ఈ ఫార్మాసిటీ పరిశ్రమ లలో ప్రమాదాలు జరుగుతున్నాయని అయినప్పటికీ పరిశ్రమల యాజమాన్యం కార్మికుల భద్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్యం వహిస్తున్నాయి అని అన్నారు. ప్రభుత్వం ఈ పరిశ్రమలలో భద్రతా పరమైన చర్యలకు సంభందించిన తనిఖీలు చేయడంలో నిర్లక్యం వహిస్తుంది అని, అలాగే ప్రమాదానికి బాధ్యులైన కంపెనీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని నష్టపోయిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని చనిపోయిన కార్మికులకీ కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు, ఈ పరిశ్రమల చుట్టుపక్కల వున్న గ్రామాలను సురక్షీత ప్రాంతాలకు తరలించి పునఃరావాసం కలిపించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సన్యాసినాయుడు. దుళ్ళ రాము నాయుడు, 79 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కింతాడ ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు ,పిల్ల శివ కృష్ణ, బోద్దపు శ్రీనివాసరావు, సర్వసిద్ధి సన్యాసిరాజు, చుక్కనాగు,దాసర త్రినాథ్ మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# విమ్స్,కేజీహెచ్ ఆసుపత్రులను సందర్శించిన

## జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్









విశాఖపట్నం : మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తొలుత విమ్స్ ఆసుపత్రిని సందర్శించి, ఆస్పత్రిలోని బెడ్ల సంఖ్యను 548 నుంచి 750 కి పెంచడానికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని కోరారు.అన్ని బెడ్ లకు ఆక్సిజన్ సౌకర్యం ఉండే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో అన్ని బోధన ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో కోవిడ్ - 19 సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. కేజీహెచ్ లోని సి ఎస్ ఆర్ బ్లాక్ ను 300 బెడ్ లతో సిద్ధం చేయాలని సూచించారు. ఛాతి ఆస్పత్రి, ఈ ఎన్ టి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి సూపరింటెండెంట్ లకు కోవిడ్ 19 పరీక్షలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ ఆసుపత్రులలో పరీక్ష ఫలితాల కోసం నిరీక్షించే సమయంలో రోగులను ఐసోలేషన్ లో ఉంచడానికి ఇంకా 250 బెడ్ లను సిద్ధం చేయాలని కోరారు. పాజిటివ్ ఫలితం వచ్చిన రోగులను కోవిడ్ -19 చికిత్స కేంద్రాలకు తరలించడానికి ఈ ఆసుపత్రులలో అంబులెన్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆయాకాలాల ప్రజల అనుభవాల, భావాల

ఆయాకాలాల ప్రజల అనుభవాల, భావాల, అభి రుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అం తకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైస లు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పు డు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహూర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసు కోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభి మన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్ల పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# ఎస్‌బీఐలో ఉద్యోగుల కోసం కొత్త పని విధానం

### ఏ ప్రాంతం నుంచైనా పనిచేసే విధంగా సదుపాయం




ముంబయి: కరోనా వైరస్ నుంచి తమ వినియోగదారులు, ఉద్యోగులను కాపాడుకొనేందుకు సంస్థలన్నీ భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు ఇంటి నుంచి పని విధానాన్ని అమలు చేస్తున్నాయి. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) మరో అడుగు ముందుకేసింది. తమ ఉద్యోగులు ఎక్కడి నుంచైనా (వర్క్ ఫ్రం ఎనీ లొకేషన్) పనిచేసే వ్యవస్థను తీసుకురానుంది. వినియోగదారుల కోసం కాంటాక్ట్ లెస్ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందించనుంది. 'ఉద్యోగులు ఏ ప్రాంతం నుంచైనా పనిచేసే విధానం అమలు చేయబోతున్నాం. వారి ఉద్యోగ, సాంఘిక జీవనాన్ని సమతూకం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ చర్యల వల్ల సంస్థకు కనీసం రూ.వెయ్యి కోట్లు మిగులుతాయి. కొవిడ్-19 సమయంలో వ్యాపారమూ అవాంతరాలు లేకుండా కొనసాగుతుంది' అని ఎస్‌బీఐ ఛైర్మన్ రజనీశ్ కుమార్ అన్నారు. 'కొవిడ్-19 మహమ్మారి డిజిటల్ బ్యాంకింగ్‌పై దృష్టిపెట్టేలా చేసింది. ఎస్‌బీఐ యూనో ఇప్పటికే చాలా వృద్ధి నమోదు చేసింది. వినియోగదారులు వ్యాలెట్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు' అని రజనీశ్ అన్నారు. వచ్చే ఆర్నెల్ల కాలంలో యూనో రిజిస్ట్రేషన్ల రెట్టింపు, గృహ రుణాలు, ముందే ఆమోదించిన రుణాలు, వ్యక్తిగత బంగారు రుణాలపై దృష్టి సారిస్తామన్నారు. ఏటీఎం కార్డులు లేకుండా నగదు చెల్లింపులు, ఇంటి వద్దకే నగదు పంపిణీ, చెక్కులు సేకరించడం వంటి కార్యక్రమాల్ని ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం ఎస్‌బీఐలో రెండు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు మంగళవారం భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ 660 పాయింట్లు నష్టపోయి 36,033 వద్ద, నిఫ్టీ 195 పాయింట్లు కుంగి 10,607 వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. హాత్‌వే కేబుల్ అండ్ డేటా, ఎఫ్‌డీసీ లిమిటెడ్, ర్యాలీస్ ఇండియా షేర్లు భారీగా లాభపడగా.. బీహెచ్ఈఎల్, ఆర్‌బీఎల్ బ్యాంక్, జిందాల్ స్టెయిన్‌లెస్ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఒక్క టెలికామ్ తప్ప అన్ని రంగాలకు చెందిన సూచీలు కుంగాయి. సూచీల్లోని ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌షేర్లు 5శాతానికి పైగా పతనం అయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు 2శాతానికి పైగా నష్టపోయాయి. ముఖ్యంగా వాహన రుణాల విషయంలో నిబంధనలు పాటించలేదనే ఆరోపణలు రావడం, విక్స్ సూచీ కూడా పెరగడం ఇన్వెస్టర్లను భయపెట్టింది.

# సచిన్ పైలట్ తొలగింపునకు గవర్నర్ ఆమోదం!



జైపూర్: రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్‌ను ఆ పదవి నుంచి తొలగించాలన్న ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ప్రతిపాదనకు గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా ఆమోదం తెలిపారు. అలాగే ఇద్దరు మంత్రులు విశ్వేందర్ సింగ్, రమేశ్ మీనాల తొలగింపునకు కూడా ఆమోదముద్ర వేశారు. సీఎల్పీ సమావేశంలో సచిన్‌కు ఉద్వాసన పలుకుతూ తీర్మానం చేసిన తర్వాత గహ్లోత్ నేరుగా గవర్నర్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ సచిన్, మంత్రులను తొలగించాలనుకుంటున్న నిర్ణయాన్ని ఆయనకు తెలియజేశారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన గహ్లోత్.. "చివరకు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ కుట్ర ఆరు నెలలుగా జరుగుతోంది. ఎమ్మెల్యేల్ని కొనుగోలు చేసేందుకు భాజపా ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. దేశవ్యాప్తంగా భాజపా ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిదికాదు. 30 మంది ఎమ్మెల్యేలు కలిసి పార్టీని ఏర్పాటు చేయలేరు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి" అంటూ పరోక్షంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలను హెచ్చరించే ప్రయత్నం చేశారు. మరోవైపు సచిన్ వర్గంలోని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముకేశ్ భాకర్‌ను కూడా పదవి నుంచి తొలగించారు.

దీంతో ఆయన గహ్లోత్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్టీ అంతర్గత ఎన్నికల్లో గెలిచి పదవిలోకి వచ్చిన తనను గహ్లోత్ ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు.

మరోవైపు రాజస్థాన్‌లో త్వరలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రుల ప్రమాణస్వీకారానికి తేదీని కూడా ఖరారు చేసినట్లు సమాచారం.

## కరోనాపై పోరులో మహిళా అధికారి కన్నుమూత



కోల్‌కతా: కరోనా మహమ్మారి మరో సీనియర్ అధికారిని పొట్టన పెట్టుకుంది. పశ్చిమ బెంగాల్ కరోనా వైరస్‌పై పోరులో ముందుండి పనిచేసి విశేష సేవలందించిన ప్రభుత్వ అధికారి దేబ్‌దత్తా రే(38) వైరస్ కారణంగా ప్రాణాలు విడిచారు. దీంతో ఆమె సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మూర్తీభవించిన మానవత్వంతో, క్లిష్ట వ్యవహారాలను కూడా సునాయాసంగా పరిష?్కరించడంలో ఆమె సునిశిత శైలిని గుర్తు చేసుకుని కన్నీంటి పర్యతమయ్యారు. హూగ్లీ జిల్లా, చందానగర్ సబ్ డివిజన్ డిప్యూటీ మేజిస్ట్రేట్ దేబ్‌దత్తా ఇటీవల కోవిడ్ అనుమానిత లక్షణాలతో హోం ఐసోలేషన్‌లోకి వెళ్లారు. అయితే అకస్మాత్తుగా శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో సెరాంపూర్‌లోని శ్రమజీబీ ఆసుపత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం కన్నుమూశారు.

# సమయం

## 'తెలుగు - వెలుగు'

అందరిని జట్టు కట్టు
అందరిని కట్టు కట్టు
మూకుమ్మడిగ - తెలుగువారంటు
తెలుగుభాష వాడుతుండు
తెలుగుభాష ఫలుకుతుండు
తెలుగుభాష విలువలుంచు
పద్యమైన - గద్యమైన - శతకమైన
కథైన - కవితయైన,
ఎంతో కొంత చదవడం తెలుగువారు సొంతం
కలగ - పులగం ఆంగ్ల పదాలు కలపొద్దు
తెలుగువారింట పుస్తకాలుంటే? సంపదున్నంత.
కొస మెరుగులు వరకు - కోరుకుంటు తెలుగు
ప్రతి కొంప, కొంపకు - అచ్చ తెలుగు తెలుసు
పని పాటులతోను - తెలుగు పాట పాడు - సులువుగ పాటు బాగుచేయు
తెలుగులో మాధుర్యం చిలుకు - బాలలు ఉచ్ఛరణే ముద్దులొలుకు.
విడమరచి తెలుగు ఫలుకు - కలుపుగోరు తెలుపు
భావాలు పుట్ట తెలుగు - తెలుగు భాషకే కలుగు
తెలుగులోనే ఫలుకు - భాష విలువ తెలుపు
ప్రకటనలన్నీ చేయు - తెలుగుభాషలోనే....

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : ఆషాడం ; తిథి : దశమి రా.8.18; భరణి ప.3.46; తె.వ.4.49ల

బుధవారం 15-07-2020

**మేషం** : వృత్తి, ఉపాధి పథకాల్లో స్థిరపడతారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. అనుకున్న పని మొదలెట్టే సమయానికి ఆటంకాలు ఎదురవుతాయి. సభ్యత్వాలు, పదవులకు స్వస్తి పలుకుతారు. పెద్దల ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాల్లో మొహమ్మాటాలు తగవు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులకు ఒత్తిడి, పనిభారం అధికం. మీ సమర్థత వల్ల అధికారులు, సహోద్యోగులకే లాభిస్తుంది. **వృషభం** : పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. రుణాలు, చేబదుళ్లు స్వీకరించవలసి వస్తుంది. మీ సంతానం విద్యా, ఉద్యోగ విషయాలపై శ్రద్ధ అవసరం. మీ సంతానం పొందిన వారే తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. పత్రికా సిబ్బందికి మార్పులు అను కూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. **మిథునం** : మీ శ్రీమతితో ఉల్లాసంగా గడుపుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. వృత్తుల వారికి గుర్తింపు, ప్రజాసంబంధాలు బలపడతాయి. శ్రమాధిక్యత, వ్యవ హారాల్లో ప్రతికూలతలు అధికం. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసివస్తుంది. జాగ్రత్త వహించండి. సోదరీ సోదరులతో ఆస్తి పంపకాలను ప్రస్తావిస్తారు. **కర్కాటకం** : దంపతుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. పుణ్య కార్యాలకు సహాయమందిస్తారు. నూతన కాంట్రాక్టులు, లీజు గడువు పొడిగింపులకు అనుకూలం. ఆశలొదిలేసుకున్న బాకీలు వసూలు కాగలవు. విశ్రాంతి లోపం, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వ్యాపారాల్లో ఆశించిన లాభాలు గడిస్తారు. **సింహం** : భాగస్వామిక చర్చల్లో కొత్త అంశాలు చోటు చేసుకుంటాయి. రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌ను అధిగమిస్తారు. గృహ నిర్మాణాలకు ప్లాను ఆమోదంతో పాటు రుణాలు మంజూరు కాగలవు. ప్లీడర్లు, ప్లీడరు గుమాస్తాలకు చికాకులు అధికం. పొగడ్తలు, ప్రలోభాలకు దూరంగా ఉండాలి. స్త్రీల ప్రతిభ చాటుకునే అవకాశం వస్తుంది. **కన్య** : వైద్యరంగాల వారు క్లిష్టమైన శస్త్రచికిత్సలను సమ ర్థంగా నిర్వహిస్తారు. పెద్దమొత్తం ధన సహాయంలో పునరాలోచన అవసరం. కోర్టు వ్యవహారాలు ఒక కొలిక్కి రాగలవు. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. ఉద్యోగస్తుల ప్రమోషన్‌కు అభ్యంతరా లెదురవుతాయి. **తుల** : వృత్తి వ్యాపారాల్లో ఆటంకాలు, చికాకులు తప్పవు. ఏ పని సక్రమంగా సాగక విసుగు చెందుతారు. యాదృచ్ఛికంగా ఆలయాలను సందర్శిస్తారు. మీ బంధువులను సహాయం అర్థించే బదులు మీరే ప్రత్యామ్నాయం చూసుకోవటం ఉత్తమం. మీ పనులు మందకొడిగా సాగుతాయి. మీ మౌనం వారికి గుణపాఠమవుతుంది. **వృశ్చికం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. ప్రయాణాల లక్ష్యం నెర వేరకపోవటంతో నిరుత్సాహానికి గురవుతారు. సిమెంటు స్టాకిస్టులు, వ్యాపారులకు మిశ్రమ ఫలితం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. **ధనుస్సు** : అగ్రిమెంటు, రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మెలకువ వహిం చండి. ఖర్చులు అదుపుకాకపోగామరింత ధన వ్యయం అవుతుంది. మీ శ్రీమతి మీరంటే ప్రత్యేకాభిమానం కలుగుతుంది. సమా వేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. **మకరం** : పాత సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. ప్రేమికుల ఆలోచనలు పెడదారిపట్టే ఆస్కారం ఉంది. సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తుల పదోన్నతికి అధికారులు సిఫార్సు చేస్తారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. **కుంభం** : రహస్యాన్ని దాచలేని మీ బలహీనత ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీలకు పనివారలతో చికాకులు, శ్రమ అధికం. లక్ష్య సాధనకు విద్యార్థులు మరింతగా కృషి చేయాలి. ఉద్యోగస్తులకు ప్రమోషన్, బదిలీ ఉత్తర్వులు అందుతాయి. **మీనం** : ఏజెన్సీలు, లీజు, గడువు పొడిగిం పులకు అనుకూలం. విద్యార్థినిల్లో ఏకాగ్రత, స్థిరత్వం నెలకొంటాయి.



# శబరిమల పదునెట్టాంబడి

## సంకీర్తన

జన్మలన్నింటిలో మానవజన్మను మించింది లేదంటారు. చేసిన తప్పొప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే పద్దెనిమిది సోపానాలను స్పర్శించాలి. అప్పుడే సమస్త పాపాలూ హరించబడతాయి. ఆ సోపానాలే పదు నెట్టాం బడి. 18 మంది ఆధిదేవతలు 18 సోపానాలుగా, పదునెట్టాంబడి పేరుతో 18 మెట్లుగా మారిన అద్భుతం శబరిమలలో మనకు సాక్షాత్కరిస్తుంది. అయ్యప్ప మాల ధరించిన స్వాములు తమ దీక్షకు పరమార్థం సిద్ధించేది పదునెట్టాంబడిని అధిరోహించినప్పుడు మాత్రమేనని నమ్ముతారు. అప్పుడే స్వామివారి దర్శనం, పాపహరణం సాధ్యమవుతుందన్నది వారి విశ్వాసం. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులు అత్యంత నియమ నిష్ఠలతో శబరిమల చేరుకుంటారు. స్వామివారి సన్నిధానానికి చేరుకోవాలంటే వీళ్లు పదునెట్టాంబడి పేరుతో పిలువబడే 18 మెట్లను ఎక్కవలసి వుంటుంది. ఈ 18 సోపానాలు అత్యంత పవిత్రమైనవిగా, శక్తి మంతమైనవిగా వారు భావిస్తారు. నలభై అడుగుల ఎత్తయిన పీఠాన్ని అయ్యప్ప స్వామి అధిరోహించడం కోసం 18 మంది అధిదేవతలు 18 సోపానాలుగా మారారని పురాణాలు చెబుతున్నాయి. ఆ 18 మంది దేవతలు ఛండిక, అన్నపూర్ణ, భద్రకాళి, భైరవి, సుబ్రహ్మణ్యేశ్వర, గంధర్వ, కార్తవీర్య, తృషనా భాయ, శృతి బేధక, కటు శబ్దక, యుడుంబు, భేతాళ, హరిప్రియ, కర్ణ పిశాచి, పుళిందిని, రేణుక, ప్రదీపిక, ప్రత్యంగిరాలుగా పిలుస్తారు. మాలధారణ చేయని వారికి ఈ మెట్ల మీదుగా ప్రవేశం వుండదు. మండల దీక్ష తీసుకుని ఇరుముడి కలిగిన భక్తులకు మాత్రమే ఈ సోపానాల మీదుగా స్వామి సన్నిధానానికి రావాలన్నది నియమం.

18మెట్లలోఒక్కోమెట్టుకు ఒక్కో విశిష్టత ఉంటుంది. ఈ మెట్లు గ్రానైట్‌తో నిర్మించినా 1985లో పంచలోహాలతో తాపడం చేశారు. వీటిని పరశురాముడు నిర్మించాడని చెప్తారు.

అష్టదిక్పాలకులు ఎనిమిది మంది(ఇంద్రుడు, అగ్ని, యముడు, నైరుతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశాన్యుడు), రెండు యోగములు (కర్మ యోగం, జ్ఞానయోగం), తరువాతవి విద్య, అవిద్య, జ్ఞానం, అజ్ఞానికి రూపాలుగా కూడా ఈ మెట్లను చెప్తారు. ఈ ఆలయంలో స్వామి కొలువైన సందర్భంగా మృదంగ, భేరి, కాహళ, దుందుభి, తుంబురు, మర్దల, వీణ, వేణు, నూపుర, మట్టుక, డిండిమ, ఢమరుక, ఢంక, దవళ, శంఖ, పటహ, జజ్జరి, జంత్ర అనే 18 వాయిద్యాలను మ్రోగించారట. ఈ మెట్లను పూజించడాన్నే పడిపూజ అని అంటారు.

అయ్యప్ప స్వామి పుట్టుక: ముక్కోటి హిందూ దేవతలలో అయ్యప్ప స్వామి ఒకరు.

ఈయనను హరిహర సుతుడని, ధర్మశాస్త, మణికంఠుడని కూడా పిలుస్తారు. శివుడు, విష్ణువుల సంగమం వల్ల పుట్టాడు, కనుక ఈ పేరు వచ్చిందని తెలుస్తోంది. అయ్య= విష్ణువు, అప్ప = శివుడు అని అర్థం. క్షీరసాగర మధనం అనంతరం విష్ణువు మోహినిగా అవతరించి దేవతలకు, రాక్షసులకు అమృతం పంచడానికి పూనుకుంటాడు. ఈ క్రమంలోనే అదే రూపంలో విహరిస్తున్న మోహిని పట్ల శివుడు ఆకర్షితుడవుతాడు.

అలా శివకేశవుల తేజస్సుతోనే అయ్యప్ప జన్మించాడన్నది పురాణ కథనం. మహిషి అనే రాక్షసిని సంహరించడం కోసం అయ్యప్పకు వీరిద్దరికీ జన్మించాడన్నది ఆయన పుట్టుకలో ఉన్న రహస్యం. ఆ రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలైలో వెలిశాడంటారు. దీక్షా, నియమాలు: భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర, పుష్య మాసాల వరకూ కఠినమైన నియమాలను ఆచరిస్తారు. ఐహికమైన సౌఖ్యాలను త్యజించడం,

# బోటు బోల్తా మత్స్యకారునికి గాయాలు



భీమునిపట్నం : భీమిలి ఎగువపేటకు చెందిన మత్స్యకారుడు ఉమ్మిడి మసేను (చిన్న) మంగళవారం ఉదయం సుమారు 8 గం..లు సమయంలో వేట పూర్తి చేసికొని తీరమునకు వస్తుండగా పెద్ద కెరటం తగిలి బోటు బోల్తా పడి, బోటు ఇంజన్ ఫ్యాన్ తగలడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని మత్స్యకార నాయకుడు వాసుపల్లి కొండబాబు (నితిన్) స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ దిద్దే సిద్దార్ధ కుమార్ ప్రధమ చికత్స చేశారు. బాదితునిని మత్యకార నాయకుడు మైల పల్లి షణ్ముఖరావు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఇందులో అల్లిపిల్లి నరసింగరావు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో నిరసనకు తరలిరావాలి

అచ్యుతాపురం : అక్రమ బదిలీలు వెంటనే రద్దు చేయాలని నేడు డీఈఓ కార్యలయం వద్ద ఫ్యాప్టో ఆద్వర్యంలో తలపట్టిన నిరసనకు ఉపాధ్యాయులు తరలిరావాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి మధు పిలుపునిచ్చారు . మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల బదిలీలకు పచ్చ జెండా ఊపిన ప్రభుత్వం దొడ్డిదారి బదిలీలు ఇవ్వడం, 1977 నుండి ఎస్సి, ఎస్టి ఉద్యోగులకు గల పూర్తి వేతనంతో కూడిన సెలవు మంజూరు ఉత్తర్వు 372 రద్దు వంటి ప్రభుత్వ చర్యలను నిరసిస్తు చేపట్టిన ఆందోళనలో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. ఈ ఆందోళనలో పాల్గొనే ఉపాధ్యాయులు తప్పనిసరిగ మాస్కులు ధరించి, భౌతికదూరం పాటించాలని ఆయన కోరారు.

# కాపు ఉద్యమ నాయకునిగా ముద్రగడ కొనసాగాలి



కర్రి వెంకటరమణ

అచ్యుతాపురం : కాపు జాతి ముద్దు బిడ్డ , శ్రేయోభిలాషి, నిజాయితీపరుడైన ముద్రగడ కాపు ఉద్యమ నాయకునిగా కొనసాగాలని శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు .కాపు జాతి అభ్యున్నతి కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి నీతి, నిజాయతీగా కాపు ఉద్యమాన్ని నడిపి ఎన్నో ఎదురుదెబ్బలు తట్టుకున్న మీరు , ఎవరో జాతి విచ్చిన్నకారులు పెట్టిన పోస్టింగ్స్ కు ఉద్యమాన్ని వీడడం బాధాకర విషయమన్నారు . మీరు ఉద్యమం నుండి వైదొలిగితే జాతి మొత్తం నష్టపోయే అవకాశం ఉందన్నారు . మీరు తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని వెంకటరమణ కోరారు.

# వైద్య సిబ్బంది తీరుపై మహిళల ఆగ్రహం

యానాం : ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై వైరస్ బాధిత మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం రాత్రి యానాం ప్రభుత్వ ఆస్పత్రి ఐసోలేషన్ వార్డులో కరోనా చికిత్స పొందుతున్న 12 మంది బాధితులను చికిత్స పూర్తయింది ఇంటికి వెళ్లిపోవాలని వైద్య సిబ్బంది సూచించారు.14 రోజులు పూర్తి కాకుండా హడావిడిగా రాత్రి సమయంలో ఇంటికి పంపించడం ఏమిటని బాధిత మహిళలు వైద్యు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిందని తీసుకొచ్చిన వైద్య అధికారులు నెగిటివ్ అని తేలకుండానే ఇంటికి ఎలా పంపిస్తారని వైద్యు సిబ్బందిని ప్రశ్నించారు.చివరికి 12 మంది బాధితులు చేసేదేమీలేక సామాన్లు సర్దుకుని ఇంటికి బయల్దేరి వెళ్లారు.అదే సమయంలో వర్షం కురవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా నెగిటివ్ అని తేలకుండానే వైరస్ సోకిన బాధితులను ఇంటికి పంపించడం పైపలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .వైరస్ బాధితుల గ్రామాల్లో, కుటుంబసభ్యుల్లో భయాందోళన నెలకొంది.


## లీగల్ ప్రకటన

**నా క్లయింటు సనపల వరహానరసింహం S/o.late సీతారామయ్య, మాధవధార వాస్తవ్యులు ఇచ్చిన భోగట్టా మేరకు మాధవధారలో గల బంగారమ్మ రెసిడెన్సీ, Flat No:TF-3 ను కొందరు దురాక్రమణదారులు అమ్మకానికి పెట్టారని, అటువంటి అమ్మకము చెల్లదని నా క్లయింటు ప్రజలకు తెలియజేస్తూ, ఈ ప్లాటును నా క్లయింటుకు తెలియకుండా కొనుగోలు చేస్తే అటువంటి అమ్మకము చెల్లదని, ఈ ప్లాటుకు సంబంధించి నా క్లయింటు తే: 13-07-2020దిన లీగల్ నోటీసు ఈ ప్లాటును ఆక్రమణ చేసినటువంటిఎస్.ఎస్.ఎస్.వి.జగన్నాధరావుకు పంపటం జరిగినది. తదుపరి నా క్లయింటు ఇతడిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొందురు.**

**SANAPALA M.M.M.KRISHNA**
**Advocate**
**Cell No:7382230309**


# మాజీమంత్రి బండారు అరెస్టు



పరవాడ : పరవాడలో గల ఫార్మాసిటీలో సోమవారము రాత్రి ప్రమాదం జరిగిన సంగతి విదితమే...

ఈ ప్రమాదం గురించి ఏమి జరిగిందో తెలుసుకొనేందుకు వెళ్ళిన మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి, పైల జగన్నాథ రావు, అట్టా సన్యాసి అప్పారావు, కన్నూరు వెంకటరమణ, బుగిడి గోవిందరావు, వర్రి పరదేశి నాయుడు అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి వైజాగ్ తరిలించారు.

# ఫార్మా కంపెనీ ప్రమాదంలో చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నరసింగరావు అరెస్టుకు సిఐటియు ఖండన

విశాఖపట్నం : ఫార్మాలో బుధవారం రాంకీ సిఈటీపి సాల్వెంట్స్ లో భారీ పేలుడు సంభవించడంతో ఒక కార్మికుడు మృతిచెందాడు. మృతిని కుటుంబసభ్యులను పరామర్శకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి. హెచ్.నరసింగరావుతో పాటు వి.వి.శ్రీనివాస్, చంద్రమౌళి, బి.వెంకట్రావులు కేజిహెచ్ కు వెళ్ళారు. పరామర్శకోసం వెళ్ళిన సిఐటియు నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి వటౌన్ పోలీస్ స్టేషన్ తరలించడాన్ని సిఐటియు గ్రేటర్ విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి. కుమార్, ఎం.జగ్గునాయుడులు ప్రకటనలో పేర్కొన్నారు.

ఫార్మాకంపెనీలో ఇదివరకే పేలుడు సంభవించిందని, అధికారులు కంపెనీల్లో తనిఖీలు చేయకపోవడం, భద్రతా చర్యలు చేపట్టక పోవడం, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఎల్జా పాలిమర్స్ ఘటన మరువకముందే ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల్లో ఇటువంటి ప్రమాదాలు జరగడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కార్మికులకు కనీస భద్రత కూడా లేకుండా ఉన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని, ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు.

### ఎమ్మెల్యే ధర్మశ్రీ సమక్షంలో

# టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక



గాజువాకలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న గవర వరం టిడిపి నాయకులు

చోడవరం : మండలంలోని గవర వరం గ్రామానికి చెందిన సుమారు 20 మందికి పైగా టిడిపి కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సమక్షంలో వైసీపీలో చేరారు. గాజువాకలో నివాసముంటున్న ఎమ్మెల్యే ధర్మ శ్రీని మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో కలసి వెళ్లి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి సీనియర్ నాయకులతో పాటు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి గండి మహేష్, కరణం హరి ప్రసాద్, మరో 20 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్భర స్థితిలో యానాం రోడ్లు



యానాం : ఓల్డ్ ఏజ్ హోమ్ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం ఆ సంస్థకు ఇవ్వవలసిన లక్షల కొలది సొమ్ము గత కొన్ని నెలలుగా ఇవ్వకపోవడంతో ఈ నెల ఒకటో తేదీ నుండి పారిశుద్ధ్య పనులు ఆ సంస్థ వారు నిలిపివేయడంతో యానం పట్టణ ములోని పలు ప్రాంతాలలో గల రోడ్లు చెత్తతో దుర్భర స్థితిలో కంపు కొడుతూ ప్రజలకు దర్శనమిస్తున్నాయి. చెత్త కుప్పల దగ్గర పందులు, పశువులు చేరడంతో ఆ ప్రాంతం అంత యుదోమలు ఈగలతో దుర్వాసన కొడుతున్నాయి. కరోనా వైరస్ రోజు రోజుకి ఆయా వ్యక్తులకు పదుల సంఖ్యలో సోకి ఆందోళనకు గురవుతున్న యానం ప్రజలు ఈ చెత్త కుప్పలు వలన మరి రోగాలకు గురు అవుతామని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కావున సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# కరోనా పట్ల జాగ్రత్తగా ఉండాలి



గొలుగొండ : కరోనా పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని మండల తహశీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో మంగళవారం కోవిడ్-19పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భౌతిక దూరం పాటించాలన్నారు. జనసమూహంలో తిరగ ొరాదన్నారు. బయటకు వచ్చినప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై నారాయణ రావు, వైసిపి నాయ కులు సుర్ల గిరిబాబు, ఈవోపిఆర్డి సీతయ్య, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

### ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో.. వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో..

# కన్నతల్లి ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు బియ్యం, పండ్లు పంపిణీ



విశాఖపట్నం : 117 రోజులుగా నిర్విరామంగా, అలుపెరగకుండా.. సేవా కార్యక్రమాలు ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో... కన్నతల్లి ట్రాన్స్ పోర్ట్ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు.. బియ్యం, పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. 39వ వార్డు వైకసీపీ కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం, సంఘ సేవకులు మణికుమార్, వెంకట్ చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. కరోనా నేపథ్యంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ కరోనా నేపథ్యంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి లేక నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### దివిస్ ఫార్మా సంస్థ ఆధ్వర్యంలో

# హైపో క్లోరైడ్ ద్రావణం స్ప్రే





భీమునిపట్నం: భీమిలి మండలం నాలుగు పంచాయతీలు అలాగే భోగాపురం మండలం రెండు పంచాయతీలలో దివిస్ ఫార్మ సంస్థ హైపో క్లోరైడ్ ద్రావణాన్ని అన్ని గ్రామాల్లో స్ప్రే చేయించారు ఈ కార్యక్రమంలో దివిస్ జిఎం పై కోటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా వైరస్ కారణంగా 6 పంచాయతీ గ్రామాలలో హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయడం ద్వారా వైయస్ తీవ్రతను తగ్గించు టకు తమ వంతు ఖుషి జరుపుతున్నామని అన్నారు ఆయా పనిచేయదనిలో వైరస్ ప్రబలకుండా తగు నివారణ చర్యలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అలాగే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వర రావు, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్ సిబ్బంది పి.అశోక్ ఆర్.మహేంద్రలు పాల్గొన్నారు.

# పిచికారి మిషన్లు అందజేసిన భాస్కర్



అనకాపల్లి : వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలలో భాగంగా జీవీఎంసీకి హైపో క్లోరైట్ ద్రావక పిచికారి మిషన్లును వైసీపీ నాయకుల 80వ ఇన్‌చార్జ్ కొణతాల భాస్కకరరావు వీటీని జోనల్ కమీషనర్ శ్రీరామమూర్తి శానిటైజర్ సూపర్ వైజర్ పళ్లా శ్రీనివాసరావుకు అందజేసారు. ఈసందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ కరోనా వైరస్ అతి వేగంగా ప్రబులుతున్న కారణంగా ప్రజలు ఆరోగ్య భద్రతకు పిచికారి మిషన్లు అందజేయడం జరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు దరించి, సామాజిక దూరం పాటిస్తూ గోరువెచ్చని నీళ్లను తాగుతూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంద్రేగుల శ్రీరామ్, కెం ఎం నాయుడు, కాంద్రేగుల సుబ్బు విల్లూరి సంతోష్ కొణతాల సంతోష్ పెంటకోట సునీల్, పెంటకోట అరవింద్ పాల్గొన్నారు.

# కొమిర గ్రామంలో పర్యటించిన అధికారులు



మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటేశ్వరరావు

గొలుగొండ : గొలుగొండ మండలం కొమిర గ్రామంలో గర్భిణికి కరోనా నిర్ధారణ కావడంతో మంగళవారం అధికారులు పర్యటించి గ్రామాన్ని కంటైన్‌మెంట్ జోన్‌గా ఏర్పాటు చేశారు. మంగళవారం అధికారుల గ్రామాన్ని సందర్శించారు. తహశీల్దార్ వెంకటేశ్వరరావు వైద్య సిబ్బందికి, గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు, వీఆర్వో, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవో సుడిగాలి పర్యటన?

అరకులోయ : మండలంలోని లోతేరు పంచాయితీ లో మంగళవారం ఐటీడీఏ పీవో వెంకటేశ్వరరావు పర్యటించారు పంచాయతీ పరిధిలో గల సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు పంచాయతీ కేంద్రంలో ఉన్న పలు సమస్యలను అది . కారులు నిర్లక్ష్యం వహించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు మరుగుదొడ్లు అలాగే డ్రైనేజీలు సచివాలయం నిర్మాణాలు పూర్తి చేయకపోవడం వల్ల ఆయన అధికారులపై మండిపడ్డారు.

# టీడీపీలో పలువురు చేరిక



విశాఖపట్నం : టీడీపీ ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు మరియు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో 38వవార్డు ప్రెసిడెంట్ గోడే నరసింహాచారి ఆధ్వర్యంలో గ
ాంధీపేట, సోల్జియర్ పేట, బుక్కా వీధికి చెందిన వార్డ్ పిఆర్‌పి అధ్యక్షుడు సోమేశ్వర రావు, వైస్సార్ సీపీ సెక్రెటరీ గొరక శశి, శ్యామ్, జగ్గారావు, జనసేన కార్యకర్తలు ఎస్.ఎల్లాజి, ప్రదీప్, కామరాజు, రాజు మరియు 20 మంది యువత తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ టీడీపీ ప్రచార కార్యదర్శి జి.సుధాకర్, సెక్రెటరీ తాలాబత్తుల మూర్తి 38 వార్డ్ టీడీపీ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ దిలీప్ కుమార్, చిన్నికృష్ణ తదితరులు పాల్గొనారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ 2019 ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఎలాగైతే మెజార్టీ వచ్చిందో, 2007 జివియంసి కార్పొరేట్ ఎలెక్షన్‌లో కంటే అత్యధిక మెజార్టి టీడీపీ అభ్యర్థిని గెలిపించుకొంటామని ప్రతిజ్ఞ చేశారు.

## సాక్షర భారత్ వయోజన విద్య ఒప్పంద సిబ్బందికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ



వెంకన్నపాలెంలో సమావేశమైన సాక్షర భారత్ వయోజన విద్య యూనియన్ నాయకులు.

చోడవరం : గత ప్రభుత్వం వందల మెమో ఇచ్చి అన్యాయంగా తొలగించిన సాక్షర భారత్ వయోజన విద్య ఒప్పంద ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని వెంకన్నపాలెం శివారులో గల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా యూనియన్ నాయకులతో కలిసి మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లపాటు పనిచేసిన వయోజన విద్య ఒప్పంద కార్మికులను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంలో విసిఓ లను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రభుత్వం వీధినపడ్డ వయోజన విద్య ఉద్యోగులను ఆదుకొని వారికి నవరత్నాల్లో అమలు చేస్తున్న పథకాలులో గాని, గ్రామ సచివాలయంలో గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మిత్రులు గాని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోయే పడనా లేఖన అభియాన్ లో గాని ఉద్యోగ అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సకల నాగేశ్వరరావు, కోన లక్ష్మణ్, యూనియన్ నాయకులు అనకాపల్లి రాంబాబు, ఆడారి ప్రసాదు, జె.ఈశ్వరరావు, గౌరీ నాయుడు, జిల్లాలో అన్ని మండలాలకు చెందిన యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : కొణతాల సీతారాం



అనకాపల్లి : పరవాడ ఫార్మాసిటీలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన కాండ్రేగుల శ్రీనివాసరావు (44) కుటుంబానికి నష్టపరిహారంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కోటి రూపాయలు ప్రకటించి మానవత్వాన్ని చాటుకోవాలని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఎల్జి పాలిమర్స్ ఘటన మరువకముందే పరవాడ ఫార్మాసిటీలో విశాఖ సాల్వెంట్స్ కంపెనీలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ఈ ప్రమాదంలో సీనియర్ కెమిస్ట్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరమన్నారు. కంపెనీ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, యాజమాన్యం ఎటువంటి సేఫ్టీ పద్ధతులు పాటించకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవల జరిగిన ఎల్జి పాలిమర్స్ ఇతర ప్రాంతాల్లో ఇటువంటి ప్రమా దాలు జరిగిన వాటిలో యాజ మాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు. అధికారులు నెల మామూళ్ల కు కక్కుర్తిపడి చూసి చూడ నట్లు వ్యవహరించడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకనైనా బాధ్యతగా అన్ని కంపెనీలు ప్రతి నెలా తనిఖీలు చేసి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్జి పాలిమర్స్ ఘటనలో ముఖ్యమంత్రి ఏ విధంగా స్పందించారో ఈ ఘటనపై అలాగే స్పందించి మృతుని కుటుంబానికి కోటి రూపాయలు గాయపడిన కుటుంబానికి లక్ష రూపాయలు చెల్లించాలని కోరారు.

# నారాయణరావుపై దాడి అమానుషం



మాట్లాడుతున్న లోకులగాంధీ

కొయ్యూరు : విజయనగరం మున్సిపాలిటీ వార్డు కార్పొరేటర్ బరిలో ఉన్న బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి యువ నాయకుడు కాళ్ల నారాయణపై దాడి పిరికి పదల చర్య అని గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో వైయస్సార్ సిపి కార్యకర్తలు నారాయణరావు ఇంటిపైకి వెళ్లి గుండాయిజాన్ని ప్రదర్శించారన్నారు. తలతో పాటు శరీరంలో పలు చోట్ల 41 కత్తిపోట్లు ఉన్నట్లుగా డాక్టర్లు గుర్తించారన్నారు. దాడి జరిగి 20 గంటలు గడిచినా ఇంత వరకు నిందితులను అరెస్టు చేయలేదంటూ దీని వెనుక వైయస్సార్ జగన్ ప్రభుత్వ ప్రణాళిక ఉందన్నారు. ఇది రాజకీయాలకు పరాకాష్ట అని, అధికారాన్ని అడ్డదారుల్లో ఉపయోగించుకొని రాజ్యాంగ విలువల్ని వైయస్సార్ జగన్ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కొంత మంది వైయస్సార్ గూండాలు నారాయణరావుని ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేకే భౌతికంగా దాడి చేసి అంతమొందించాలని కంకణం కట్టుకున్నట్లు దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర వాసులు శాంతికాముకులని పులివెందుల వాతావరణం ఇక్కడ కూడా కనిపిస్తుండటం ఆందోళనకరమన్నారు. ఈ సంఘటన యావన్మందీ ముక్త కంఠంతో ఖండించాలన్నారు. 41 కత్తిపోట్లతో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ సిబ్బంది కూడా పట్టించుకోకపోవడం అతి దారుణమైన వైసిపి జగన్ ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతుందన్నారు.

అందుకు గాను ఆయన్ను విశాఖపట్నం ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ చేసి ఐసియులో చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని బిజెపి జాతీయ నాయకత్వం దృష్టికి వెళ్లిందని, నారాయణరావుకి జగన్ ప్రభుత్వం అన్యాయం చేయదలచుకుంటే న్యాయపోరాటం ద్వారా దోషులను కఠినంగా శిక్షించే విధంగా ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందన్నారు.

బిజెపి నారాయణరావుకి తన కుటుంబ సభ్యులందరికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు అలిమెల రాజు, మండల నాయకులు కొర్రు నూకరాజు పాల్గొన్నారు.

## నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తికీ 14 రోజులు రిమాండ్



దేవరాపల్లి : నాటుసారాతో పట్టుబడిన వ్యక్తికి చోడవరం మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు స్థానిక ఎస్ ఐ పి. నరసింహమూర్తి తెలిపారు. దీనికి సంభందించిన వివరాలను మంగళవారం ఆయన విలేకరులకు తెలిపారు. మండలంలోని ఎం.అలమండ గ్రామంలో అక్రమంగా నాటుసారా రవాణా జరుగుతుందని ముందస్తు సమాచారం రావడంతో ఎస్సై తమ సిబ్బంది రాము ,వెంకటరావు సహకారంతో వెళ్లి దాడి చేయగా అలమండ గ్రామానికి చెందిన మునస గురువు నాయుడు తన ఇంటి వద్ద నాటుసారా అమ్ముతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. గురువు నాయుడు వద్ద నుంచి 5 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేశామన్నారు. అనంతరం ముద్దాయిని చోడవరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించడంతో తర్వాత చోడవరం సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు.

# రాజగృహం మీద దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రావిచెట్టు సెంటర్ నందు ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నందు రాజ గృహం మీద దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలని నినాదాలు చేశారు.ముందుగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరమర్ల.మధుబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ గృహం అయిన ఆయన నివాసమును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడము చాలా ఘోరమైన సంఘటన అని తెలిపారు. అదేవిధంగా మాల మహానాడు అధ్యక్షుడు తాడి.సింహాచలం మాట్లాడుతూ మన దేశానికి అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించ మహెూన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు.అలాగే రాజ గృహం మీద దాడి చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని న్యాయవాది రాయి.శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో తాటిపాక.శ్రీను.విద్యార్థి నాయకులు,యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పెదనందిపల్లి యువకుడి మృతి

- గ్రామంలో విషాదఛాయలు





దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామానికి చెందిన గణివాడ శ్రీనివాసరావు (30) అనే యువకుడు తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి .కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.కుటుంబీకులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కరోనా పరిస్థితి కారణంగా గతంలో ఒక ఫైనాన్స్ కంపెనీలో పనిచేసే ఆగిపోయిన నా కుమారుడు ఇటీవల ఇంటి అవసరాలరీత్యా గాజువాక లోని అమూల్ కంపెనీలో పార్సల్ ట్రావెల్ డ్రైవర్ గా చేరాడనిమృతుడి తల్లిదండ్రులు వెంకటరమణ, తల్లి రామరత్నం తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గాజువాక నుంచి విజయవాడ కు బయలుదేరి సామర్లకోట వరకు డ్రైవింగ్ చేసిన మృతుడు శ్రీనివాసరావు, సహాయ డ్రైవర్ ఆంజనేయులు కు అప్పగించాడు దీంతో సహాయం డ్రైవర్ ప్రయాణం సాధించడంతో శ్రీనివాస్ విశ్రాంతి తీసుకున్నాడు ఈ సమయంలో కత్తిపూడి హైవే వద్ద ఆగివున్న లారీని అమూల్ పార్సల్ ట్రావెల్ బండితో బలంగా ఢీకొట్టడంతో నిద్రిస్తున్న శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం తన స్వగ్రామం పెద్ద నందిపల్లి గ్రామానికి తీసుకువస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు శ్రీనివాస్ కు భార్య పద్మ రెండేళ్ల కుమార్తె ఉన్నారు.భార్య ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి శ్రీనివాసు మృతితో కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు.

# ఆర్‌ఎంపీ వైద్యులకు టెలి మెడిసిన్ శిక్షణ




భీమునిపట్నం : భీమిలి నోవాటెల్ లో ఆర్‌ఎంపి గ్రామీణ వైద్యులకు, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం మరియు ఎన్నారై హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో టెలీ మెడిసిన్ శిక్షణ కార్యక్రమం జరిగింది దీని లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోగులతో అతి చేరువగా ఉన్న గ్రామీణ వైద్యులను టెలిమెడిసిన్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లయితే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ శిల్ప తెలిపారు. మన దగ్గర ఉన్న సెల్లో నే యాప్ ద్వారా పేషెంటు వివరాలు ఆర్ ఎం పీ హాస్పటల్ డాక్టర్లకు తెలిపితే, వారు ఏ విధమైనటువంటి వైద్య అందించాలో వ్రాత పూర్వకంగా మందులతో సహా తెలియజేస్తారని, ఈ విధానంలో ఆర్‌ఎంపి వైద్యుడు ఎక్కడ అతి వైద్యం జరగ కుండా మరియు ఈ కోవిడ్19 పరిస్థితిలో అందరూ భద్రత కలిగిన ఉండొచ్చని ఈ సంద ర్భంగా తెలిపారు. సంఘ అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ ప్రభుత్వం చేయవలసిన పని ఒక ట్రస్ట్ హాస్పిటల్ అయినా ఎన్నారై వారు ఇలాంటి శిక్షణ ఇచ్చి ఆర్‌ఎంపీ లను విద్యావంతులు చేయ డం హర్షం తెలియజేశారు. రాష్ట్రంలో సుమారు 40 వేల మంది పైన ఉన్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ఇలాంటి శిక్షణ ఇస్తే మంచిదని జోషి కోరారు. ఈ కార్య క్రమంలో జోనల్ కార్యదర్శి గోపాలరావు కనకారావు, మంగ శివ ప్రసాద్ చిరంజీవి మహిళా అధ్యక్షురాలు ఎన్. సుగుణ ఈశ్వరి. భీమిలి ఆర్‌ఎంపీల అధ్యక్షుడు ఎన్. రామకృష్ణ మరియు ఆస్పత్రి యాజమాన్యం శ్రవణ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పరీక్షలు రద్దు చేయాలి

విశాఖపట్నం : విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన విశాఖ టీడీపీ జిల్లా కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో...

డిగ్రీ, పి.జి, ఇంజినీరింగ్ పరీక్షలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ...

టీడీపీ అర్బన్ జిల్లా నాయకులు ఆనంద్ బాబు, పాండు, రామానంద్, నూకరాజు, శంకర రావు, శివాజీ,సౌత్ నాయకులు బాపు ఆనంద్, నున్న నాగేంద్ర, పంపాన రాజ్యలక్ష్మి, రామరాజు తదితరులు హాజరయ్యారు.

# గ్రామాలలో ఇంటర్ అడ్మిషన్ క్యాంపెయిన్

- విద్యార్థులను నేరుగా కలుస్తున్న అధ్యాపక బృందం



దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది కలిసి 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని పలు గ్రామాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ క్యాంపెయిన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. స్వర్ణలత మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కళాశాలతో సంబంధమున్న అన్ని ఉన్నత పాఠశాలలను సందర్శించి ఇంటర్ లో ప్రవేశించే విద్యార్థులకు ప్రభుత్వ రాయితీలు, కళాశాలలో ఉన్న వసతులు, ఉత్తమ విద్యా బోధన తదితర విషయాలను ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థులకు వివరిస్తున్నామన్నారు. దేవరాపల్లి మండలంతో పాటు కె. కోటపాడు, అనంతగిరి, చీడికాడ, వేపాడ మండలాల్లోని గ్రామాలకు వెళ్లి నేరుగా విద్యార్థులను కలిసి అడ్మిషన్ క్యాంపెయిన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తమ కళాశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యా బోధన ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వారికి నచ్చిన మీడియంలో చేరి చదువుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మాధవధార గ్రామ అభివృద్ధిలో పూజారి ఉదయ్‌కుమార్ పాత్ర కీలకం

## పుట్టిన రోజును పురస్కరించుకొని చీరల పంపిణీ



మాధవధార : స్థానిక మాధవధార గ్రామంలో మాధవధార గ్రామ అభివృద్ధి భాగస్వామి పూజారి ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా మురళీనగర్ లో గల సనపల వరప్రసాద్ నివాసం వద్ద స్థానిక మాధవధార గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సనపల.వరప్రసాద్ మాట్లాడుతూ పూజారి ఉదయ్ కుమార్ విశాఖలో బ్రాండ్ ఇమేజ్ సంపాదించిన నాయకుడని,స్నేహ శీలి,రాజకీయ పార్టీలకు అతీతంగా మాధవధార ప్రాంతానికి సేవలందిస్తూ,గ్రామంలో స్థానికంగా కీలక సమస్యలపై స్పందిస్తూ చురుకుగా పాల్గొనే యువకుడు, మాధవధార లో స్థానిక స్మశాన వాటిక నిర్మాణ కార్యక్రమానికి ఎంతో మంది దాతలు దగ్గరికి వెళ్లి నిర్మాణ కార్యక్రమానికి సహకరించిన వ్యక్తి, వ్యక్తిగత సలహాదారుడు, గ్రామ అభ్యుదయానికి పాటుపడే వ్యక్తి,జిల్లాలో నాయకులను తయారు చేసి వారిని ఉత్సాహ పరిచే ఉత్సాహవంతుడు, వ్యవస్థ పై అవగాహన కలిగిన ధైర్యవంతుడు, అందరి వాడుగా ముద్ర వేసుకున్న వ్యక్తి పూజారి.ఉదయ్ కుమార్ అని అతను ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సనపల.వరప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సనపల.బంగారు రాజు,సనపల.ఏకాంతవెంకటేశ్వర్లు,ఎండ.ధాత్రి,ఎస్.టి.వి. రమణ మూర్తి, సనపల.రామచంద్రరావు, పప్పల శ్రీహరి,పప్పల.గోపాల్,కంచరాన అజయ్, సనపల సత్యనారాయణ, పప్పల. గౌరిశంకర్,సనపల.నరసింహ స్వామి, వై.వి.సత్య నారాయణ, చక్రి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# సింహాచలం దేవస్థానం లో భారీగా

# ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

## గగ్గోలు పెడుతున్న సిబ్బంది

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని భారీగా తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.కోవిడ్ మహమ్మారి విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో అప్పన్న ఆదాయానికి భారీగా గండిప డింది ప్రస్తుత పరిస్థితిలో రెగ్యులర్ సిబ్బంది పెన్షనర్స్ కి సగం జీతం చెల్లించడానికి కటకట లాడుతున్న నేపథ్యంలో ఆలయ ఆర్థిక సంక్షోబమ్ వెళ్లి ఔట్ సోర్సింగ్ సిబ్బంది పై పడ్డది పర్యవసానంగా సుమారుగా 140 మంది పై పడి వారి బ్రతుకులు రోడ్డున పడుతున్నాయి. ఈ పరిణామంతో సిబ్బంది కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు మా కుటుంబానికి అధరువు లేదంటూ కన్నీరు పర్యంతమౌతున్న సిబ్బంది ఈ విపత్కర సమయంలో...

ఉద్యోగులను తీసివేయ టం భావ్యం కాదని ప్రభుత్వం ఆలయలనుం డి వసూలు చేస్తున్న 20 పర్సెంట్ కార్పస్ ఫండ్ ను తిరిగి చెల్లించి వీరిని ఆదుకోవాలని ఇన్నాళ్లు వీరితో సేవలు చేయించుకొని విపత్కర సమ యంలో వారిని తొలిగించి వారి కుటుంబాలను రోడ్లు పాలు చేయొద్దని మాజీ ట్రస్టు బోర్డ్ సభ్యులు పాసర్ల ప్రసాద్ కోరారు.

# యానాంలో 48 కు చేరిన పాజిటివ్ కేసులు

యానాం : యానాంలో కరోనా వైరెస్ విజృంభిస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతుంది . కొత్తగా మంగళవారం 10 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ఇప్పటివరకు మొత్తం 48 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి . కొత్తకేసులు నమోదైన ప్రాంతాలు ద్రాక్షారామ - యానాం రహదారి వీధిలో -4 , బిసి హాస్టల్ క్వారంటైన్ లో -1 , దొమ్మేటిపేటలో -3 , ఫెర్రి రోడ్డులో -1 , నీలపల్లి రహదారిలో -1 కేసులు నమోదయ్యినట్లు ఆర్ఏ శివరాజ్ మీనా తెలిపారు

# జిల్లాలో సప్త వార ప్రక్రియ ప్రారంభం



శ్రీకాకుళం : జిల్లాలో సప్త వార ప్రక్రియ స్టిక్కర్ల అతికింపు కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఇంటింటా ఫీవర్ సర్వేలో భాగంగా ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా సర్వే చేసిన ఇంటిలో కరోనా లక్షణాలతో ఉన్నవారి వివరాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు, 60 సంవత్సరాలకు పైబడి ఉన్న వారి వివరాలు సేకరించడం జరుగుతోంది. ఈ వ్యవస్థ పక్కాగా, మరింత పకడ్బందీగా సాగుటకు జిల్లా కలెక్టర్ జె నివాస్ ప్రణాళికలు రచించారు. ఇందులో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం విధిగా ప్రతి ఇంటిని సందర్శించుటకు నిదర్శనంగా వారానికి ఒక రంగు స్టిక్కర్ చొప్పున తయారు చేయించారు. ఏడు (సప్త) వారాలకు దీనిని రూపకల్పన చేశారు. ఇంద్రధనస్సు రంగులు విబిగియర్, వాయిలెట్, ఇండిగో, నీలం, పచ్చ, పసుపు, ఆరెంజ్, ఎరుపు రంగుల స్టిక్కర్లను రూపొందించారు. మొదటి వారం సోమ వారం రోజున సందర్శించే కార్యకర్తలు వాయిలెట్ రంగు స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికిస్తారు. తరువాత వారం మంగళ వారం రోజున సందర్శించి ఇండిగో రంగు స్టిక్కర్ ను, తదుపరి వారానికి ఒక స్టిక్కర్ చొప్పున నీలం, పచ్చ, పసుపు, ఆరెంజ్, ఎరుపు రంగు స్టిక్కర్లను అతికిస్తారు. ప్రతి ఇంటికి వెళ్ళి వారి వివరాలు తీసు కోవడమే కాకుండా కరోనా సమాచారం అందించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తారు. మాస్కులు ధరించడం, సబ్బుతో లేదా శానిటైజర్ తో తరచూ చేతులు శుభ్రపరచుకోవడం, భౌతిక దూరం పాటించడం, ముఖంపై చేతులు పెట్టకుండా అవగాహన కల్పించనున్నారు. తద్వారా సామాజిక వివక్ష నుండి దూరం చేయడమే కాకుండా వ్యాధి లక్షణాలు ఉన్నవారు తక్షణమే ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకునే అవకాశం ఉంది. సప్త వార ప్రక్రియను జిల్లా కలెక్టర్ నివాస్ ఆలోచన మేరకు శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే ప్రారంభించడం జరిగింది. మంగళ వారం శ్రీకాకుళం పట్టణ పరిధిలో సీపన్నాయుడు పేటలో పట్టణ కోవిడ్ ప్రత్యేక అధికారి టివివి ప్రసాద్, కోవిడ్ వైద్య అధికారి సి.హెచ్.సీతామహలక్ష్మి నేతృత్వంలో స్థానిక ఏ.ఎన్.ఎం రజని, సచివాలయ శానిటరి సహాయకులు, ఇతర సిబ్బంది, వాలంటీర్లతో స్టిక్కర్లు అతికించే కార్యక్రమం జరిగింది.

పట్టణ కోవిడ్ ప్రత్యేక అధికారి టివివి ప్రసాద్, కోవిడ్ వైద్య అధికారి సి.హెచ్.సీతా మహలక్ష్మి మాట్లాడుతూ సప్త వార ప్రక్రియ కార్యక్రమం ప్రారం భించడం మంచి పరిణామమన్నారు. ఆరోగ్య సిబ్బంది, సచి వాలయ సిబ్బంది ప్రతి ఇంటిని సర్వే చేస్తున్నారని, స్టిక్కర్లు అతికించడం వలన మరింత పకడ్బందీగా సర్వే జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో కోవిడ్ పై ఉన్న భయం పోగొట్టడం, సామాజిక వివక్ష లేకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఈ కార్యక్రమం మరింత ఉపయోగపడుతుందని వారు చెప్పారు.

# అద్దెల ఒత్తిడి నుంచి రక్షించాలి



విశాఖపట్నం : లాక్ డౌన్ కాలంలోహాస్టల్ బిల్డింగ్ అద్దెలు పూర్తిగా చెల్లించలేమని 50 శాతం అద్దెలు మాత్రం తీసుకునే విధంగా బిల్డింగ్ ఓనర్స్ ని ఒప్పించే విధం గా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విశాఖ హాస్టల్ ఓనర్స్ అసోసియేషన్ ఇందులోప్రెసిడెంట్ మంగ రాణి, వైస్ ప్రెసిడెంట్ మాధురి కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని శ్రీ విశాఖ హాస్టల్ ఓనర్స్ అసోసియేషన్ విశాఖపట్నం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద శాంతియుత సమీక్ష దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంగరాణి, మాధురి మాట్లాడుతూ తాళం వేసి ఉన్న హాస్టల్ కి వేలల్లో కరెంట్ బిల్స్ వచ్చాయన్నారు. అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లులుని తక్షణమే మాఫీ చేయాలని కోరారు. సెక్రటరీ రోణంగి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫైనాన్సర్ వద్ద నుంచి ఎక్కువ వడ్డీలకు అప్పులు తీసుకుని తీసుకొని అప్పుల ఊబిలో కూరుకుపోయాం అనారు. తమ హాస్టల్లను చిన్న తరహా పరిశ్రమలుగా గుర్తించి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీలకు రుణాలు ఇప్పించాలని కోరారు. హాస్టల్స్ నడుపుతూ విద్యార్థులకు, ఉద్యోగులకు సహకరిస్తున్న తమకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు. ఈ శాంతియుత సమీక్ష దీక్ష లో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ దుర్గారావు ,ట్రెజరర్ రమేష్, జాయింట్ ట్రెజరర్ అప్పాజీ, నీలిమ, ఎం. శ్రావణి ఇతర కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



**కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా 31వ వార్డ్ సూర్యా బాగ్ లో ఇంటి ఇంటికి, దుకాణ సముదాయాలకు, కనకల వీధి, జోన్-3 ఆఫీస్ మెయిన్‌రోడ్డు, సరస్వతి పార్క్ ఏరియా లో మలేరియా సిబ్బంది తో సోడియం హైపో క్లోరైడ్ స్ప్రేయింగ్‌ని జివియంసి వారి సహ కారంతో చేయిస్తున్న మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్, వాన పల్లి రవికుమార్ వార్డు సెక్రటరీ సారిపల్లి మహేష్, మలేష్, లోహిత్,మౌళి చంద్ర, కుషాల్, అప్పారావు,నాయుడు, కనక రాజు, మంగ రాజు, శ్రీనివాస్, శేఖర్, మలేరియా హెల్త్ అసిస్టంట్ అప్పారావు,పబ్లిక్ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.**

# అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

యానాం : యానాంలో కోవిడ్- 19 పాజిటివ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో కరోనావైరెస్ వ్యాప్తిని కట్టడిచేయడానికి అధికారయంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని మంగళవారం పలువురు ప్రజాసంఘాలు , వివిధ రాజకీయపార్టీల నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు . యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డుల సంఖ్య పెంచాలని కోరారు. మొత్తం 100 పడకల ఆసుపత్రిని కోవిడ్ ఆసుపత్రిగా ప్రకటిస్తే వైరెస్ బారిన పడిన వారికి మెరుగైన చికిత్స చేయడానికి వీలుంటుందని అన్నారు. శాంపిల్స్ ను తీసుకున్న తర్వాత ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పడుతుండటం ఆందోళన కల్గిస్తుందన్నారు. తీరప్రాంత గ్రామాల్లో గ్రామ పెద్దల సహకారాన్ని కూడా తీసుకుని కరోనా కట్టడికి కృషి చేయాలన్నారు. ఇటీవలి హైద్రాబాద్ నుంచి వచ్చిన మహిళను ప్రభుత్వక్వారంటైన్లో ఉంచారు . ఆమె శాంపిల్స్ ఫలితాలు రావడానికి వారం సమయం పట్టింది . ఈ నేపథ్యంలో ఆమె అందరితోను కలిసిపోయింది . తీరా ఆమె పాజిటివ్ అని తేలడంతో ఆమెతో ఉన్నవారంతా ఆందోళనకు గురవుతున్నారు . ఒక గ్రామంలో హోమ్ క్వారంటైన్ లో ఉన్న నలుగురు యువకులు ఊరంతా తిరిగగా వారి శాంపిల్స్ పాజిటివ్ అని తేలింది . పోలీస్ కానిస్టేబుల్ , హోమ్ గారులకు ఇద్దరు కరోనా బారిన పడ్డారని అన్నారు. ఈ నేపథ్యంలో కోవిడ్ పరీక్షల సంఖ్య పెంచాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు, ఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ , యానాం హ్యూమన్ ఫర్ సర్వీస్ అధ్యక్షుడు గుత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వరుస ప్రమాదాలతో భయబ్రాంతులను చేస్తున్న పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ

లంకెలపాలెం : ఎల్జీ పాలిమర్స్ తగన మరువకముందే ఫార్మాసిటీలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మొన్న సాయినార్ లైఫ్ సైన్సెన్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో విషరసాయన వాయువులు పీల్చి ఇద్దరు కార్మికులు మృత్యువాత పడిన సంఘటన మరువకముందే సోమవారం రాంకీ ఫార్మసిటీకి చెందిన రసాయన వ్యర్ధ జలాలను శుద్ధి చేసే కేంద్రం వద్ద విశాఖ సాల్వెంట్ ఫార్మా కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి సమీపంలో ఉన్న సాల్వెంట్స్‌కు మంటలు వ్యాపించి భారీ శబ్దాలతో పాటు అగ్నికీలు ఎగిసిపడ్డాయి. అనకాపల్లి, ఎన్టీపిసి, విశాఖ ప్రాంతాలనుండి 12 అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేశాయి.

# మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించిన సిడిఎంఏ



విశాఖపట్నం : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు / కార్పొరేషన్లు, ఆర్.డి.ఎం.ఏ.లు, పర్యవేక్షక ఇంజినీర్లు (పబ్లిక్ హెల్త్)లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి.డి.ఎం.ఏ., ఎస్.ఆర్.కె.జి. విజయ కుమార్, చీఫ్ ఇంజినీర్ (పి.హెచ్.) తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రమంతా కరోనా తీవ్రత ప్రభావం ఉన్నందున, పట్టణాలలో మరీ ముఖ్యంగా ఎక్కువగా ఉండడము చేత, కమిషనర్లు అందరూ తగు జాగురూకతతో మెలిగి రసాయనాలు చల్లించడం, పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా నిషేదిత ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. వైరస్ వ్యాప్తి జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ప్రతీ గృహానికి మాస్కుల పంపిణీ అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టబోయే ఆధునిక స్మశాన వాటికలు గురుంచి చర్చించారు. మున్సిపల్ పాఠశాలల్లో చేపట్టే నాడు-నేడు పథకంలోని అభివృద్ధి పనులు పురోగతిని ఇంజినీర్లును అడిగి తెలుసుకున్నారు. ప్రతీ మున్సిపాలిటీ / కార్పొరేషన్ల లో ఓ.డబ్ల్యు.ఎం.ఎస్. పద్ధతి ద్వారా ఇండ్ల నుండి చెత్త సేకరణలో పురోగతిని కనబర్చాలన్నారు. వార్డు సచివాలయాలలో కార్యదర్శులు, వాలంటీర్లను రేషనలైజేషన్ త్వరగా పూర్తిచేయాలన్నారు. మరీ ముఖ్యంగా, వార్డు సచివాలయాలతో గృహాల మ్యాప్పింగ్ ప్రక్రియ తగు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులుగాని, సేవా దరఖాస్తులు పరిష్కరించడంలో మ్యాప్పింగ్ ప్రక్రియ తగు ప్రాధాన్యత కలిగి ఉంటుందన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులకు గాని, వేతనాలుగాని ప్రతీ నెల 5వ తేదీ లోపల చెల్లించాలన్నారు. వార్డు సచివాలయాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి అనువైన మున్సిపల్ లేదా ఇతర శాఖల స్థలాలు వివరాలు పంపాలన్నారు. వివిధ మున్సిపాలిటీలు / కార్పొరేషన్లలో పెండింగుగా ఉన్న స్పందన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలకు ముఖ్య ఆదాయ వనరుల వసూలుపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా 5% రాయితీ అమలులో ఉన్నందున ఆస్తిపన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. జి.వి.ఎం.సి. కి సంబందించిన విషయములపై, కమిషనర్ డా. జి. సృజన స్పందించి, సమాధానాలు ఇచ్చారు. ఇంకా అదనపు కమిషనర్ డా. సన్యాసి రావు, చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వరరావు తగు వివరణలు ఇచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి, రాష్ట్ర స్థాయిలో సి.డి.ఎం.ఏ, ఎస్.ఆర్.కే.జి. విజయ కుమార్ తో పాటు, ఇంజినీర్ ఇన్ చీఫ్ చంద్రయ్య, మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్, ఆశాజ్యోతి, జాయింట్ డైరెక్టర్లు తదితరులు హాజరవ్వగా, జి.వి.ఎం.సి. నుండి కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వర రావు, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, సి.ఎం.ఓ.హెచ్. కే.ఎల్.ఎస్.జి. శాస్త్రి, పి.డి.యూ.సి.డి. శ్రీనివాసరావు, డి.సి.ఆర్. ఫణిరామ్, డి.ఇ.ఓ. శ్రీనివాస రావు, బయోలాజిస్ట్ పైడిరాజు, స్టాటిస్టికల్ ఆఫీసరు రమణ మూర్తి, పర్యవేక్షక ఇంజినీర్లు, వివిధ విభాగాల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల లో గోవులు వ్యధ కొన్ని మృత్యువాత

## సిబ్బంది తొలగించొద్దు అంటూ టీడీపీ నాయకులు ధర్నా



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి కృష్ణాపురం గోశాలలో గోవుల వ్యధ వర్ణనీతం లాక్ డౌన్ మరియు పరిమిత నిధులు దేవస్థానము మరియు దాతలు ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో సరైన ఆలన పాలన లేక గోవులు అలమటిస్తున్నాయి అంతేకాక గోశాల సిబ్బంది ని తొలగిస్తు న్డటం తో గోవులు ను పట్టించుకొనే నాధుడు లేక సౌకర్యం లేక కొన్ని దూడలు కూడా మరణిస్తున్నాయి ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు పాశర్ల ప్రసాద్ మరియు పిసిని వరహనర్సింహం గోశాలలో సిబ్బంది ని తొలగించ వద్దూ అంటూ గవర్నమెంట్ ఆలయాల నుండి వసూలు చేస్తున్న కార్పస్ ఫండ్ ని వీరికి చెల్లించి వీరిని ఆదుకోవాలని ఇన్నాళ్లు గోవులు సాకిన వీరు రోడ్లు పాలై పోతారని సంరక్షకులు లేక గోవులు చనిపోతున్నా యని వీటికి ఎవరు సమాధానం చెపుతారు సంచయిత గజపతి గారు అంటూ

వైసీపీ ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని గోవులు నురక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటుగా గోశాల సిబ్బంది పాల్గొని నిరసన తెలిపారు

# పాదయాత్రలో హామీలన్నీ అమలు చేస్తున్న ఘనత వైఎస్ జగన్ దే

- నేను విన్నాను - నేను ఉన్నాను స్ఫూర్తి తో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు
- అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ చేసిన కె.కె.రాజు





విశాఖపట్నం నార్త్ : కరోనా నేపద్యంలో పేదలను ఆదుకునేందుకు అక్షయపాత్ర వారి అద్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త కె.కె రాజు హాజరై పేద మధ్య తరగతి వారికి ఆయన చేతులు మీదుగా అంద జేశారు.

ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడు తూ ఈ కరోనా నేపద్యంలో పేద మధ్య తరగతి వారికి ఆదుకునేందుకు నిత్యావసర సరుకులు అందించి ఆదుకోవడం అభినంద నీయమని అన్నారు. ఈ కరోనా సమయంలో అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చెపెట్టిన 12నెలలులోపే ఆరోజు పాదయాత్ర సమయంలో ఏవిధంగా అయితే లినేను విన్నాను - నేను వున్నానులి అని చెప్పారో ఆరోజు చెప్పిన దాని కంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక జగన్మోహన్ రెడ్డి గారిది మాత్రమేనని స్కూల్ కి వెళ్లే పిల్లలు దగ్గర నుండి 60సంవత్సరాలు దాటిన వృద్ధులు వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ, నిబద్ధత, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మనఅందరం జగన్మోహన్ రెడ్డి గారికి అండగా నిలబడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అభ్యర్థులు,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సాల్వెంట్స్ కర్మాగార ప్రమాదంపై విచారణ కమిటీ

### జిల్లా కలెక్టరు వినయ్‌చంద్



విశాఖపట్నం : సోమవారం రాత్రి పరవాడ దగ్గరి జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో విశాఖ సాల్వెంట్స్ కర్మాగారంలో సంభవించిన అగ్ని ప్రమాదం పై విచారణ జరిపేందుకు కమిటీని నియమించినట్లు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తెలిపారు. (1) ఫ్యాక్టరీల జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ రెడ్డి, (2) పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుభాన్, (3) విశాఖపట్నం ఆర్ డి ఓ కె. పెంచల కిషోర్, (4) జిల్లా ఫైర్ ఆఫీసర్ %ఎజం% రామ్ ప్రకాష్, (5) జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.రామలింగేశ్వర రాజు ఈ కమిటీలో ఉంటారని చెప్పారు. 13వ తేదీ రాత్రి గం. 10:30 లకు జరిగిన ప్రమాద కారణాలపై విచారణ జరిపి సవివరమైన నివేదిక ను వెంటనే సమర్పించమని కమిటీని ఆదేశించినట్లు ఆయన తెలియజేశారు.

# కళింగ కుల అభ్యున్నతికి ఆధ్యుడు బొడ్డేపల్లి

### గల్లీ నుండి ఢిల్లీ స్థాయిలో శ్రీకాకుళం వాడిని వేడిని వినిపించిన మహానేత

### బొడ్డేపల్లి రాజగోపాల్ రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం






పశ్చిమ గోదావరి జిల్లా : భారతదేశంలోని ప్రాచీనమైన సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన కళింగ కులస్తుల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు బొడ్డేపల్లి రాజగోపాల్ రావు అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధిపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం

పశ్చిమ గోదావరి జిల్లా కళింగ గూడెం గ్రామంలో ఎర్పాటు చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ కాంస్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధిపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ దేశంలోనే వెనుకబడిన జిల్లాగా గుర్తింపు పొందిన శ్రీకాకుళం జిల్లాలా యొక్క ఖ్యాతిని ఢిల్లీ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చిన మహానేత బొడ్డేపల్లి రాజగోపాలరావు అని అన్నారు. ప్రపంచంలో కళింగ కులస్తులు ఏ మూలన ఉన్నా బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలను మరువకూడదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు డా, కిల్లి కృపారాణి ,స్థానిక శాసన సభ్యులు మంతెన రామరాజు , వైసీపీ ఇన్ ఛార్జ్ పి.వి.ఎన్ రాజు, డా,,కిల్లి.రామ్మోహనరావు, మరియు కళింగ కమిటీ పెద్దలు పాల్గొన్నారు

## భూలోకమాత అమ్మవారి సేవలో వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : కొత్త వెంకోజీపాలెం లో కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ భూలోకమాత అమ్మవారి పండుగ సందర్భంగా వైసిపి నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ అమ్మవారిని ప్రత్యేక పూజ కార్యక్రమంలోపాల్గొన్నారు. పూజా అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాధ ములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి దయతో త్వరలో కరోనా మహమ్మారి అందరి జీవితాల నుంచి తరలిపోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కరోనా నేపథ్యంలో అందరూ సామజిక దూరం పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శివానందం, కార్యవర్గ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు ఆడారి శ్రీను, పీలా ప్రేమ్ కిరణ్ జగదీశ్, మద్దాల భాను, శరకం నాగేశ్వరరావు, దాడి ఈశ్వరరావు , మహిళా అధ్యక్షు రాలు పీలా జోషిల, చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా పరిశ్రమల ప్రమాదాల వెనుక కుట్ర కోణం

- చంద్రబాబు పాత్రపై అనుమానాలు
- విశాఖ ఇమేజ్ దెబ్బతీసేందుకే కుట్రలు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం: విశాఖపట్నంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై తమకు అనుమానాలున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ తెలిపారు.

పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఇమేజ్ను దెబ్బతీసేందుకు కుట్రలు పాల్పడుతున్నట్టు భావిస్తున్నామన్నారు. ఇలాంటి కుట్రలు కుతంత్రాలు ఒక చంద్రబాబు నాయుడు మాత్రమే చేయగలరని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తాను వ్యక్తిగతంగా కోరుతున్నానని చెప్పారు. జరుగుతున్న ఘటనలు, ప్రతిపక్షాల తీరు చూసి ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. భోపాల్ గ్యాస్ ప్రమాద బాధితులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో డబ్బులు అందలేదని, కానీ ఎల్జి పాలిమర్స్ బాధితులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. విశాఖను జగన్ పరిపాలన రాజధానిగా చేయాలన్న ప్రతిపాదనలకు అడ్డుకట్ట వేయడానికి ఇవన్నీ చేస్తున్నారా అనే అనుమానం కలుగుతోందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు చూస్తుంటే, ఒకే రకమైన ప్రమాదాలు జరగడం పట్ల అనుమానాలు బలపడుతున్నాయి అన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడానికి ఎన్టీఆర్ మరణానికి కారణమయ్యారని, రాజధాని అమరావతి భూముల విషయంలో నూ ఎన్నో కుట్రలకు పాల్పడ్డారని అన్నారు. ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమంలోనూ రైలు ను తగలబెట్టడం నికి కారణం అయ్యారని , ఇప్పుడు అమరావతిలో ఆయన పెట్టుబడులు ఆస్తులు కాపాడుకోవడానికి విశాఖ ఏమైనా పర్వాలేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. విశాఖ లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రచారం చేసి లబ్ది పొందాలని చంద్రబాబు చూస్తున్నారని ధ్వజ మెత్తారు. గోదావరి పుష్కరాలు లో ఎంతో మంది చనిపోతే కుంభమేళాలో చనిపోవడం లేదా అని చంద్రబాబు ప్రశ్నించారు అని, ఇప్పుడు ఎక్కడప్రమాదాలు జరుగుతాయి? శవాల మీద రాజకీయాలు చేయాలని ఎదురుచూస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని, ఎప్పుడైనా దానికి కారణమైన వారిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు అని ప్రశ్నించారు. ఎల్జి పాలిమర్స్ సంఘటనలో నిందితుల విదేశీ వారైనా మంత్రి జగన్మోహన్ రెడ్డి బాధితుల పక్షాన నిలబడి ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని అభినందించే స్థితిలో చంద్రబాబు లేరని పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రభుత్వంలో ప్రజలందరూ మేలు పొందుతున్నారని పేర్కొన్నారు.









Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com